# గురుతు

దైవ పరిచర్యచేయుట మిక్కిలి ఆనందమగు పని. దేవుని ఆరాధించుటకై ప్రభువు ఈ దినమును తిరిగి అనుగ్రహించాడు.

ఈ సమయమున వాక్యమును నేర్చుకొందము. ఈ రాత్రికి స్వస్థతా కూటముయుండును. తరువాత రొట్టెవిరచు కార్యక్రమముండును.

ఒక చిన్న బిడ్డను అభిషేకించవలెనని సహో॥ నెవెల్లీ చెప్పాడు. బిడ్డను తెచ్చినట్లయితే మన కార్యక్రమమును ఆరంభించుకొందము. త్వరగా వచ్చినట్లయితే, వాక్యమునకు వెళదాం.

వాక్యమును విత్తుటే ప్రథమ కార్యము. ప్రభుని వాక్యము వినుటకై సమయం వినియోగించుదం. మిమ్మునందరిని కలిసికొను అవకాశము వచ్చినందులకై సంతోషించుచున్నాను.

గత ఆదివారపు ప్రార్థనాకూటంలో స్వస్థతనొందినవారు చేతులెత్తండి. ఓ! చాలా మంచిది.

ఈ కూటము ముగిసిన పిదప నేను గృహానికి వెళ్ళిపోవాలి. న్యూయార్క్‌లో కూటమునకు హాజరుకావలసియున్నాను. తరుణము దొరికినట్లయిన మరోసారి ఇక్కడ కూటమునకు హాజరు కాగోరుచున్నాను.

తిరిగి వచ్చి ష్రీవ్‌పోర్టుకు వెళ్ళాలి. ఆ తరువాత దేవుని చిత్తమయితే గృహం చేరుకొని, పిల్లలతో సెలవులు గడపవలెనని ఉద్దేశించుచున్నాము. ఆ తరువాత ఫోనిక్సులో కూటములు జనవరిలో ఆరంభమగును. సహో॥ గార్షియా ఉన్నస్థలములో కొన్నివేలమందికి సరిపడు పెద్ద భవనమును నిర్మించియున్నారు. అయితే అక్కడున్న సంఘము చాలా చిన్నది. అవసరమైనపుడు వచ్చి ఆ గొప్పభవనమును నన్ను వాడుకొనమని చెప్పిరి. చాలా వందనములు చెల్లించుచున్నాను.

జనవరి ఫిబ్రవరి, మార్చి నెలల్లో దక్షిణదేశాల్లో కూటములు ఏర్పాటు చేయబడినవి. ఈ క్రిష్టమస్ దినాల్లో ఆఫ్రికాలో కూటములు ఏర్పాటు చేయ

నిర్ణయించాము. కాని, ఆ సమయములో వర్షం కురియుటవలన బురద ఎక్కువగానుండును. కూటమునకు జనులు వచ్చుటకు అనుకూలముగానుండదు. అందుకే ఆ తరువాత పెట్టవలెనని నిశ్చయించాము.

మాకొరకు ప్రార్థించండి. మేము మిమ్మును ప్రేమించుచున్నామని మీరెరుగుదురు. ఊహించిన దానికన్నా సమృద్ధిగా దేవుడు మిమ్ము ఆశీర్వదించునుగాక !

ఈ రాత్రికి గొప్ప స్వస్థత కూటము జరుగనై యున్నది. మాతో నుండుటకై మిమ్మునందరినీ ఆహ్వానించుచున్నాము. విశ్వాసులందరూ సంస్కార ఆరాధనలో పాలుపొందవచ్చును.

వాక్యము చదువబోవు ముందుగా ఒక్క క్షణము తలలు వంచి, ప్రార్థించుదం. విత్తబడబోవుచున్న వాక్యమును దేవుడు ఆశీర్వదించునట్లుగా మన మధ్యనున్న సహో॥ లీ వ్యాలీ వచ్చి ప్రార్థించవలెనని కోరుచున్నాను.

ఇపుడు వాక్యమును భయ భక్తులతో సమీపించుదం. నిర్గమకాండము 12వ అధ్యాయము - 12, 13, వచనములు చదువుకొందము.

ఆ రాత్రి నేను ఐగుప్తుదేశమందలి మనుష్యులలోనేగాని, జంతువులలోనేగాని, తొలి సంతతియంతయు హతము చేసి, ఐగుప్తు దేవతల కందరికిని తీర్పు తీర్చుదును. నేను యెహోవాను.

మీరున్న ఇండ్లమీద ఆ రక్తము మీకు గురుతుగా నుండును. నేను ఆ రక్తమును చూచి, మిమ్మును నశింపచేయక, దాటిపోయెదను. నేను ఐగుప్తుదేశమును పాడుచేయుచుండగా, మిమ్ము సంహరించుటకు, తెగులు మీ మీదికి రాదు.

"గురుతు" అను అంశమును గూర్చి ఈ సమయమున ధ్యానించుకొందము. రక్తము మీకు గురుతుగా నుండునని ఇక్కడ చెప్పబడుచున్నది. జాగ్రత్తగా ఈ వర్తమానమును వినండి ! ఇది చాలా కఠినమైన అంశము.

ఎవరినో సంతృప్తిపరచు ఉద్దేశ్యంతో మన మీ స్థలంలో కూడుకొనలేదుగాని, సహోదరుడు ప్రార్థించినట్లుగా వాక్యము కొరకే మనము వచ్చి

యున్నాము. వాక్యము మన యొద్దకు వచ్చుచున్నది. ఈ లోకములో మనకు సహాయము చేయునది వాక్యము మాత్రమే.

మనము మరణించు జీవులము. మానవ జాతియంతయు నిత్యత్వము కొరకు కాచుకొనియున్నది. రానున్న పరిస్థితిని ఎదుర్కొనుటకు సిద్ధపడు సమయమిదియే. మనముందు ఒక మార్గమున్నది. మార్గము నెన్నుకొను స్వేచ్ఛను దేవుడు మనకు ఇచ్చియున్నాడు. ఆదాము అవ్వలకు ఆయన అవిధముగానే స్వేచ్ఛను అనుగ్రహించెను. మనకు కూడా అట్టి స్వేచ్ఛా వాతావరణము అనుగ్రహించినాడు.

జీవితములో క్రీస్తులేకుండా ఎంత పురోభివృద్ధిచెందినప్పటికిని, ఎన్ని ఘనవిజయములు సాధించినప్పటికిని, అవన్నియూ సున్నతో సమానము.

బుద్ధిహీనులగు జనులు అన్నియూ సాధించి, ఎంతో అభివృద్ధిచెంది క్రీస్తును పోగొట్టుకొనుచున్నారు. నీవు క్రీస్తును అంగీకరించితేచాలదు అంతకన్న లోతునకు దిగవలసియున్నావు. పొందిన దానిని నిత్యజీవితములో ఉపయోగించుట నేర్చుకొనవలెను. పొందిన దానిని దాచిపెట్ట, గూడదు.

వైద్యుని వద్దకు వెళ్ళి మందుతెచ్చుకొని అలమరలో పెట్టి దాచినంత, వలన నీ జబ్బునయమవదు. నీబాధకు ఉపశమనము కలుగచేయునది. మందు. దానిని నీవు ఉపయోగించవలెను. కొద్దినిమిషాలు నీవు ఆలస్యము చేసినట్లయితే కొన్నిసార్లు బహు విపత్కర పరిస్థితులు సంభవించవచ్చును. నీవులోనికి ఉపయోగించినట్లయితే ఎంతో భేదమునుచూడగలవు.

ఒక్క క్షణములో నీవు చేయు తీర్మానమే, నిన్ను నిత్యజీవమునకు వారసునిగా చేయును. ఆయన దానిని ఇపుడు నీకిచ్చుచుండగా చేతిని చాపి అందుకొనుము.

రక్తము ఒక గురుతుగానుండును. అసలు గురుతు అనగా ఏమియో చూద్దాం. గురుతు అనగా ఒక సూచన. రక్తము మీకొక గురుతుగా ఉండునని దేవుడు ఇశ్రాయేలీయులతో ఇక్కడ చెప్పుచున్నాడు. అది గొర్రెపిల్ల రక్తము.

వధించబడిన గొఱ్ఱెపిల్లను యెహోవా దేవుడు ఇశ్రాయేలీయుల వద్ద నుండి కోరుచున్నాడు. రక్తము తప్పక చిందించబడవలెను. ఈ గురుతును దేవుడు ఇశ్రాయేలీయులకు అనుగ్రహించెను. ఈ గురుతు తప్ప మరే ఇతర గురుతును దేవుడు గుర్తించడు.

లోకమునకయితే ఇదొక వెర్రితనముగా కనిపించవచ్చును. గాని దేవుని ఏకైక మార్గమదియే. ఆయన కోరుకొను ఒకే ఒక గురుతు అదియే. మూల్యము చెల్లించనిదే, నీవు ఆ గురుతును పొందలేవు.

రక్తము చిందించిన పిదప నీవా గురుతును పొందుకొనగలవు. ఆ రక్తపు గురుతును చూచినపుడు, ఆ మరణదూత దాటిపోవును. ఆ గురుతు నీకే ఇయ్యబడియున్నది. ఎంత ధన్యత ? దానిని నీవు బహు జాగ్రత్తగా దాయ వలసియున్నది.

దానిని మాత్రమే ఆయన గుర్తించును. మరొక ప్రత్యామ్నాయము లేదు.

దానిని మాత్రమే నేను చూచెదనని దేవుడు చెప్పుచున్నాడు.

వారి నీతి, వారి మంచితనము, వారి విద్య, వారి దుస్తులు, ఆయన కక్కరలేదు. ఈ గురుతు మాత్రమే ఆయనకు కావలెను. దానినే ఆయన చూచుచుండును.

ఆ రక్తపు గురుతు మాత్రమే యెహోవా దేవుని సంతృప్తిపరచును. రక్తమే ఆగురుతు.

ఆ ఫలము తిను దినమున నీవు నిశ్చయముగా మరణమవుదువని ఆయన చెప్పెను. అయితే వారు తిన్నందున జీవమును పోగొట్టుకొనిరి. అపవిత్రులయిరి. ఆ చెడిన మనుష్యులను పవిత్రపరచుటకు కృపగల దేవుడు మరొక జీవమును ప్రత్నామ్నాయముగా అంగీకరించెను.

అవిధేయతద్వారా, వాక్యమును నమ్మక, తన్ను అపవిత్రపరచుకొనిన తన బిడ్డలను దేవుడు చూచి జాలిపడెను. ఆ చెడిన మానవుని స్థానములో

మరొకటిచావవలసియున్నది. లేనిచో మానవ జాతికి ప్రయోజనము కలుగ దని కృప గల దేవుడు చూచి, ప్రత్నామ్నాయ మేర్పరచెను.

అందుకే దేవుడు కయీను ఫలములను అంగీకరించలేదు. రక్తము కలిగిన జీవి బలిగా అర్పింపబడవలెను. ఆ రక్తమే గురుతుగా నుండును. ఇది దేవుని క్రమము.

దేవుడు దేనిని కోరుచున్నాడు? జీవమును. బయటకు వచ్చిన జీవ మును రక్తము సూచించుచున్నది. రక్తము చిందించబడినదని చెప్పినపుడా, ఒక జీవి మరణించినదని అర్ధమగుచున్నది. ప్రాణమునకు గురుతు రక్తమే.

ఇట్టి గురుతు ద్వారా, ఆరాధించుటకై వచ్చిన విశ్వాసి, గుర్తింప బడుచున్నాడు.

విశ్వాసి రక్తము క్రింద నిలబడి యుండవలెను. రక్తము ఆతనికి పైగా నుండును. నిర్ధోషిగా తీర్చబడుటకొరకు, ఏపాపమెరుగని గొర్రెపిల్లను తన స్థానములో నిలబెట్టి వధించవలసియున్నాడు. దేవుడు ఆ ప్రాణమును కోరుచున్నాడు. అదియే దేవుని పరిశుద్ధ న్యాయము.

పాపికి బదులుగా మరొక అమాయక జీవి నిలబడి శిక్షను పొందుచు న్నది. రక్తము కలిగిన జీవియే దేవునికి అవసరమైయున్నది కాని ఫల ములు కాదు.

రక్తమును చిందించిన ఆరాధకుడు విమోచనా కార్యమును పొంది నట్లుగా గుర్తింపబడుచున్నాడు. ఎందుకనగా ఆతనికి గురుతుగా చిందించ బడిన రక్తము నిలచియున్నది. ఇది క్రీస్తుకు ఎంత గొప్ప సాదృశ్యము!

రక్తము క్రింద నిలచిన విశ్వాసి పరిపూర్ణుడుగా తీర్చబడుచున్నాడు.

మిక్కిలి అమాయకమగు జీవి గొర్రెపిల్ల అని నేను చెప్పగలను. యేసుక్రీస్తును గొర్రెపిల్లగా దేవుడు పోల్చి చెప్పెను. ఆయన వచ్చి తన్ను పావురముతో పోల్చుకొనెను. మిక్కిలి పరిశుభ్రమయిన పక్షి పావురము మాత్రమే. గొర్రెపిల్లకూడా అట్టిదే. కళంకములేని, నిష్కపటమగు జీవులు ఈ రెండే అని ఊహించుచున్నాను.

యోహాను ద్వారా యేసు బాప్తిస్మము పొందిన సమయమున, దేవుని ఆత్మ పావురము వలె ఆయనపైకి దిగినదని, బైబిలు చెప్పుచున్నది.

తోడేలు స్వభావమునకును, పావురము స్వభావమునకును ఎంతో భేదమున్నది. పావురము స్వభావమును, గొర్రెపిల్ల స్వభావముతో మాత్రమే సరిపోల్చగలము. ఆ రెండింటి స్వభావమును ఒక్కటే.

ఆయన గొర్రెపిల్ల రీతిగా ఈలోకమునకు దిగివచ్చెను. ఆయన గొర్రె పిల్లగా జన్మించెను. ఆ విధముగానే పెంచబడెను.

కాబట్టి అట్టి ఆత్మమాత్రమే క్రీస్తును చేర్చుకొనగలదు. తక్కిన ఆత్మలు పొందప్రయత్నించును గాని పొందజాలవు.

గమనించండి! ఆయన గొర్రెపిల్లగా ఈ లోకమునకు వచ్చెను. పావురము గొర్రెపిల్ల, పావురమునకు విధేయత చూపించినది. ప్రశ్నించ కుండా నడిపించిన చోటునకు సంతోషముగా నడచిపోయినది.

మనము గొర్రెలమయితే, ఈ రోజున దేవుడు మనలను నడిపించిన చోటునకు, తిరుగుబాటు చూపకుండా నడిచివెళ్ళుదుము గదా! ఆయనకే మనలను మనము సంపూర్తిగా సమర్పించుకొని పయనింతుము.

విధేయతకు గొర్రె చిహ్నముగా యున్నది. గొర్రె త్యాగబుద్ధి కల్గిన జీవి. స్వార్ధములేనిది. పెరుండబెట్టి బొచ్చు కత్తిరించుచున్నను, అది మారు పలుకక లోబడియుండును. తనకున్నదంతయూ పరిత్యాగము చేయును. అది గొర్రెస్వభావము. నిజక్రైస్తవుని స్వభావముకూడా అట్లే యుండవలెను. లోకమునకు భయపడక, తమ సర్వస్వమును దేవుని కొరకిచ్చుటకై ముందంజవేయుదురు.

క్రీస్తే ఆ గొర్రెపిల్ల. ఐగుప్తులో స్వాభావికమగు గొర్రెపిల్ల అర్పింపబడినది. చిందించబడిన రక్తము గురుతుగానుండెను. అర్పణ, మరియు, విశ్వాసి ఒక్కటే అని ఆ గురుతు సూచించుచున్నది.

నీయొక్క బల్యర్పణ ద్వారా నీవు నీ జీవితములో గుర్తింపబడెదవు. అర్పణయే నీవేమైయున్నావో సూచించును. గొర్రెపిల్లను వధించి, ఆ రక్త

మును తన కొరకు వర్తింపచేసికొనిన సంగతి ఆరాధికుడు దేవునికి తెలియు చున్నాడన్న మాట. ఇక అతడు సిగ్గునొందవలసిన పనిలేదు. ఎవరిని చూచి ననూ, దాగుకొనక, బహిరంగముగా తన్నుతాను బయలుపరచుకొనును. ఆ గురుతును చూచినవారు కూడా అతనిని దాటిపోవుదురు. ఆ రక్తమునకు అంత ప్రాముఖ్యమున్నది.

అనేకులు రహస్యముగా క్రీస్తును వెంబడించవలెనని తలంచుదురు. ఎందుకనగా తాము క్రైస్తవులమన్న సంగతి ఇతరులకు తెలియుట వారి కిష్టముండదు. తమ చుట్టు ప్రక్కలనుండు వారికి ఆవాసన తగులకుండా మూసిపెట్టుకొనజూతురు. ఆ విధముగా నుండుటను ఎంతో గొప్పగా పరిగణిం తురు.

కాని అది నిజక్రైస్తవ్యము కాదు. బహిరంగ జీవితములోను, ఆఫీసు లోను, వీధిలోను, సంఘములోను, నివసించు ప్రతి స్థలములోను తన క్రైస్తవ గురుతును చూపించవలెను.

రక్తపు గురుతు లేనిదే, నిబంధనకు విలువలేదు. విడుదలకు రక్తమే గురుతుగానున్నది.

విశ్వాసము ద్వారా రక్తమును ఉపయోగించినపుడు విమోచనను పొందగలవు.

దేవుని ఉగ్రత ఆదేశమును దాటిపోవుటకు ముందుగా రక్తముచిం దింపబడవలెను. ఉగ్రత క్రుమ్మరించబడిన పిదప ఏమి చేసిననూ లాభముం డదు.

ఆ గొర్రెపిల్ల సాయంకాలమున చంపబడినది. రక్తము కూడా సంధ్యా సమయముననే ద్వార బంధములపై నుంచబడినది.

సంధ్యా సమయముననే ఆ గురుతు అమలులోనికి వచ్చినది. సాయం కాల యుగములో మనము జీవించుచున్నాము. సంఘమునకిది సంధ్యా సమయము. నాకు కూడా ఇది సంధ్యా సమయమే. నా వర్తమానమునకు కూడా ఇది సంధ్యాసమయమే. నేను గతించిపోవుచున్నాను. సాయంకాలపు సువార్తతో నేను కదిలిపోవుచున్నాను.

నీవు పనిచేయవలసిన సమయమిదియే. సమయము నీకొరకు ఆగదు. దేవుని ఉగ్రత భూమిమీద క్రుమ్మరించబడబోవు కాలములో మన మున్నాము. రక్తము క్రిందలేని సమస్తమును నశించును.

రక్తము జీవముయొక్క మూలమైయున్నది. రక్తమునుండి జీవమును వేరుచేయలేము. రక్తములోనే జీవమున్నది. మానవునికిని, జంతువునకును భేదమున్నది. జంతువునకు ఆత్మలేదు. తాను దిగంబరిగానుండిన సంగతిని అది ఎరుగదు. పాపమనగా ఏమియో అది ఎరుగదు. అది జీవించు ప్రాణి, అంతేగాని జీవించు ఆత్మకాదు. గొర్రెను లేక మరేదో జంతువును బలిగా అర్పించినపుడు, ఆ మానవునిలోనికి జంతు జీవము వచ్చుటలేదుగాని, ఆ రక్తము వలన పరిహారము కల్గుటను చూచుచున్నాము. రక్తము, పోయిన జీవమునకు గురుతుగాయున్నది.

ఈ మహిమకరమగు నిబంధనలో, రక్తమునకు జీవమునకు మధ్య ఒక భేదమున్నది. నేటి విశ్వాసికి గురుతు పరిశుద్ధాత్ముడు. అది దేవుని యొక్క పరిశుద్ధ ఆత్మ. నేటి సంఘమునుండి దేవుడు కోరుచున్న గురుతు అదియే. దేవుడు ఈ గురుతును తప్పక చూడవలెను. మనందరిలోను ఈ గురుతును తప్పక చూడవలెను. మనందరిలోను ఈ గురుతు తప్పక కనపడి తీరవలెను.

సంధ్యాఛాయలు కనబడుచుండగా, దేవుని నమ్మని నేశముల మీదికి పైనుండి ఉగ్రత క్రుమ్మరించబడబోవుచున్న సంగతి స్పష్టమగుచున్నది. ఈ సంగతులను బోధించుచున్న నేను, మొదట సరియైన స్థితిలో నిలువబడ నాశించుచున్నాను.

ఉగ్రత క్రుమ్మరించబడుటకు సిద్ధముగాయున్నది. పరిశుద్ధాత్మ అను గురుతును నీ మీద దేవుడు చూచుచున్నాడు. ఇదొక్కటే నిన్ను రక్షించు గురుతు. దీనిని చూచినపుడు, ఆ ఉగ్రతదూత దాటిపోవును. విశ్వాసిలోనికి వచ్చిన యేసుక్రీస్తు యొక్క జీవము పరిశుద్ధాత్మయేనని గుర్తించుడి.

ఒకసారి మరణించిన జంతువు మరెన్నడూ జీవించబోదు. దానికి పునరుద్ధానములేదు. ద్వారబంధములపైనను, తలుపులపైనను ఈ రక్తము

చల్లబడవలెను. ఆ గృహమును దాటిపోవువారందరకూ వధింపబడిన గొర్రె పిల్లయొక్క రక్తపు గురుతు కనపడును — ఆమేన్ !

ప్రతి విశ్వాసియూ పరిశుద్ధాత్మను కల్గియుండవలెను. వధించబడిన గొర్రెపిల్లయగు క్రీస్తు జీవము ప్రతి విశ్వాసిపైన ముద్రించబడవలయును. ఇక ఉగ్రత నీపై కిరాదు. అదొక్కటి మాత్రమే నిన్ను ఉగ్రత నుండి తప్పించును. సంఘ సభ్యత్వము పుచ్చుకొన్నందువలన, రానున్న ఉగ్రత నుండి కాపాడబడవు సుమా !

జంతుబలికాదుగాని. దేవుడే మన కొరకు సజీవయాగము చేసినాడు. జంతు బలి ఇక అవసరంలేదు. ఆయనే పరిహారార్థ బలియైనాడు. రక్తమాంసములు గల మానవునిగా రూపము ధరించుకొని, దేవుడు ఈ లోకమునకు వచ్చెను. మనందరము మనుష్య సంయోగము వలన పుట్టినవారము. కాని ఆయన అట్టి విధముగా జన్మించలేదు. ఈ కారణముననే, ఆయన మనలను విడుదలచేయు అధికారమును కల్గియున్నాడు.

మనలోనున్న జీవము లోకసంబంధమైన జీవము. ఈ జీవము అనిత్యమైనది. దీనికి తీర్పు తీర్చబడి శిక్షవిధించబడియున్నది. దానికి నీవు అతుకులు వేయజాలవు. దానిని నున్నగా చేయులేవు. దానిని మంచిగా చేయు మార్గములేదు. అది మరణించవలసియున్నది.

చనిపోయిన ఆ జీవమునకు బదులుగా, యేసుక్రీస్తు జీవము నీలోనికి రావలసియున్నది. అదియే పరిశుద్ధాత్మ. దేవుని గురుతు. యేసుక్రీస్తు రక్తమును అంగీకరించినట్లుగా అదే సూచనయైయున్నది.

బిడ్డ ఈ లోకములో జన్మించబోవు ముందు, నీరు, రక్తము, ప్రాణము బయటకు వచ్చును. రెండవదిగా రక్తము వచ్చును. చివరగా జీవము వచ్చును.

యేసుక్రీస్తు శరీరమునుండి కూడా, నీరు, రక్తము, జీవము బయటకు వచ్చెను. నీతి, పరిశుద్ధత, బాప్తిస్మము అను గురుతులద్వారా సంఘం మరియు వధువు జతపరచబడియున్నది.

కొందరు గొఱ్ఱె చర్మములను, మేక చర్మములను, వేసికొని, దరిద్రులై యుండి, శ్రమపడి హింసపొందుచున్నారు. వీరందరు తమ విశ్వాసము ద్వారా సాక్ష్యము పొందినవారైననూ, మనము లేకుండా సంపూర్ణులు కాకుండు నిమిత్తము దేవుడు మనకొరకు మరి శ్రేష్టమైన దానిని సిద్ధపరచెనని హెబ్రీ 11వ అధ్యాయములో వ్రాయబడియున్నది.

పరిశుద్ధాత్మ గురుతును పొందిన సంఘము లేకుండా వారు సంపూర్ణులు కారు. మనమీద వారు ఆధారపడి యున్నారు. ప్రసంగించవలసిన బాధ్యత నాపై యున్నది. ముందే నిర్ణయించబడిన బీజములను ప్రోగు చేయుట దేవుని పనియై యున్నది. నీటియుగము, రక్తపు యుగములోనున్నవారందరితో, ఈ పరిశుద్ధాత్మ యుగమువారుకూడా చేర్చబడవలెను.

ఇశ్రాయేలు ఎన్నో కార్యములను పూర్తిచేసినది. కాని సాయంకాలమున ఈ రక్తపు గురుతు అవసరమొచ్చినది. ఉదయకాలమునగాని, గొఱ్ఱె పిల్లను సిద్ధపరచిన 14 దినముల కాలములోగాని ఈ గురుతు అక్కరకు రాలేదు.

రానున్నదానిని ఇశ్రాయేలు గుర్తించెను. ఆ విధంగానే లూథర్ వెస్లీ, ఫిన్నీ, నాక్స్, కాల్విన్ మొదలగువారు గుర్తించి యుండిరి. అదే ఇది.

సంఘమునకు మరల అగ్నిస్తంభము రానున్న సంగతిని వారందరూ ఎరిగియుండిరి. ఈ సంగతులు జరుగు కాలము వచ్చునని వారెరుగుదురు. వారు చూడ నిశ్చయించిరి గాని చూడలేకపోయిరి.

అందరి కాలములోను గొఱ్ఱెపిల్ల యున్నది. కాని ఇది గురుతుసమయము. ప్రతి గృహము ఈ గురుతుతో కప్పబడవలసి యున్నది. ప్రతి అంతరంగము ఈ గురుతుతో కప్పవలసియున్నది.

యేసుక్రీస్తు శరీరమే దేవుని గృహమై యున్నది. ఒకే ఆత్మద్వారా మనమందరము ఈ గురుతులోనికి బాప్తిస్మము పొందియున్నాము. దానిలో భాగమై యున్నాము. ఈ గురుతును చూచినపుడు దాటిపోవుదునని దేవుడు సెలవిచ్చుచున్నాడు.

ఎట్టి ఘడియలలో మనము జీవించుచున్నామో చూడండి! రక్తము ద్వారా విశ్వాసి గుర్తించబడినాడు. బయటకుపోయిన ఆత్మయే గురుతుగా యున్నది. రక్తము కాదుగాని ఆ ఆత్మయే గురుతుగా నున్నది. కల్వరిలో రక్తము చిందంచబడినది. ఇది యధార్థము. కాని ఆ రక్తము తిరిగి ఆయా మూలపదార్థములలో కలిసిపోయినది, ఆయన భుజించిన ఆహారముద్వారా ఉత్పత్తి కాబడిన ఆ రక్తము తిరిగి ఆ పదార్థములలోనికి కలిసిపోయినది.

రక్తకణపులోపల జీవమున్నది. అందువలననే రక్తకణము కదలుచున్నది. ఈ కణములన్నియు కలిసి, మానవాకారమును ఏర్పరచుచున్నవి. శరీరధారిగానున్న ఇమ్మానుయేలు, నరరూపము ధరించిన దేవుడు. ఆ జీవము పరిశుద్ధాత్మ ద్వారా మానవులోనికి వచ్చుచున్నందున క్రీస్తును చూడకల్గుచున్నాము.

భార్య భర్తలు ఏకమైయున్నలాగున, క్రీస్తు మరియు వధువుకూడా ఐక్యపరచబడియున్నారు. వీరిరువురి సువార్తయు ఒక్కటే.

మరణము ఆయనను మరుగుచేయలేకపోయినది. ఆయన తిరిగి అదే వ్యక్తిగా పరిశుద్ధాత్మరూపములో వచ్చియున్నాడు. ఆయన తన కార్యమును నిలుపుచేయక కొనసాగించుచున్నాడని అపొస్తలుల కార్యములో వ్రాయబడినది.

యేసుక్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగాయున్నాడు. అదే అసలయిన సూచన.

పేతురు, యోహానులు శృంగారమను దేవాలయపు ద్వారముగుండా పోవుచుండిరి. అక్కడ తల్లిగర్భమునుండి కుంటిగా జన్మించిన ఒక మనుష్యుడుండెను. వెండి బంగారములు మాయొద్దలేవుగాని, యేసుక్రీస్తు నామమున లేచి నడువుమని ఆ శిష్యుడాజ్ఞాపించెను.

వారు విద్యలేని పామరులయినప్పటికిని, యేసుతోవారుండినందున సమస్తమును గుర్తించిరి. అదే గురుతు.

నాకు కూడా అదే గురుతుయున్నది. లేవలేక పడియున్న నా సోదరులను లేవవలసియున్నాను.

"నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురని" యేసు చెప్పెను. ఏ వర్తమానమైనా సరే, గురుతులను, సూచనలను చూపించవలసియున్నది. గురుతును చూపించవలసిన కాలమాసన్నమయినది.

సంఘఉద్దేశ్యమును నెరవేర్చుటకే మనము వచ్చియున్నాము. రక్తమును చూచినపుడు ఆయన దాటిపోవును. మరి దేనివలననూ ప్రయోజనం కలుగదు. రక్తము వలననే !

దేవునినుండి వచ్చిన గురుతు పరిశుద్ధాత్మ మాత్రమే. ఒక గొప్ప వేదాంత పండితుడు నావద్దకు వచ్చి, "సహో" బ్రెన్‌హాం ! ఈ పరిశుద్ధాత్మనుగూర్చి క్రొత్తగా బోధించుచున్నావేమిటి ? అది క్రొత్తదేమికాదు. అన్ని యుగములలోను దానినిగూర్చి మనము తెలిసికొంటిమిగదా ? అని ప్రశ్నించాడు.

"నీవు పరిశుద్ధాత్మను ఎపుడు పొందితివి ?" అన్నాను. "నేను నమ్మిననాడే" అన్నాడాయన.

అంత నేను ఆయనతో ఇట్లు చెప్పాను : అ. కా. 19 వ అధ్యాయములో కొందరు బాప్తిస్మము పొందిన విశ్వాసులను, పౌలు పరిశుద్ధాత్మానుభవముగురించి ప్రశ్నించగా, ఆ విషయమే తమకు తెలియదని జవాబిచ్చిరి కదా ? వారు యేసుక్రీస్తు నామములో బాప్తిస్మముపొంది యుండనట్లుగా తెలిసికొనెను. వారు నమ్మిరి, అంతేగాని, అనుభవించలేదు. యేసుక్రీస్తు నామమున తిరిగి బాప్తిస్మము పొందమని పౌలు వారికి ఆజ్ఞాపించెను వారట్లు చేయుగానే ఆ గురుతు వారికివ్వబడినది. దేవుని మహిమ పలకుచూ ప్రవచించుచూ వారు గుర్తింపు పొందిరి.

పరిశుద్ధాత్మయే మన గుర్తింపు పత్రము. సంఘసభ్యత్వమువలన గాని, బైబిలు జ్ఞానం వలనగాని, యేసుక్రీస్తునుగూర్చి తెలిసికొన్నందు వలనగాని నీవు క్రైస్తవుడవు కానేరవు. క్రీస్తు ఎంతవరకు నీలో జీవించుచున్నాడు ? అనునదియే ప్రధాన అంశము.

నిన్ను నీవు మృతునిగా ఎంచుకొనినపుడు, ఆయన నీలో జీవించును. ఇకను జీవించువాడను నేను కానుగాని క్రీస్తే అని పౌలు చెప్పుచున్నాడు. అందుకే పౌలు జీవితము పూర్తిగా మారిపోయినది.

రక్షకుని జీవము మనలోనున్నది. అదియే పరిశుద్ధాత్మ. అదే నిజమైన గురుతు.

నీవు పెద్ద నేరము చేసిపట్టుబడినావనుకో. కోర్టులో నిన్ను పరిశోధించి, నేరస్థుడవని రుజువయినపుడు, నీకు మరణశిక్ష విధించారనుకొందము. కరెంటు, లేక ఉరి, లేక మరే ఇతర పద్ధతుల ద్వారానో నీవు మరణశిక్షననుభవించ వలసియుందువు. అట్టి శిక్షనుండి నన్ను తప్పించుటకు నీవు మరొక వకీలును పెట్టుకొననిచో, శిక్ష తప్పదు. మంచి పేరుగల, జ్ఞానముగల వకీలును నీపక్షమున వ్యాజ్యమాడుటకు నీవు నియమించుకొనవలెను. అట్టి వకీలును కనుగొని నపుడు నీచింత అంతయూ తీరిపోవును. అయితే నీలో ఇంకొక ప్రశ్న మిగిలియుండును. అదేమనగా, ఈవకీలు నా కేసును తన వాదన ద్వారా కొట్టించవేయుగలడా ? లేదా ?

కాని మన కేసులో దేవుడే, అనగా న్యాయాధిపతియే నరుడైనాడు. మోషే, ధర్మశాస్త్రము, ప్రవక్తలు, మరెవ్వరూ చేయులేని పనిని ఈయన చేసెను. వాది. ప్రతివాది, ఆయునే అయ్యెను. న్యాయశాస్త్రమును తన చేతులలో నుంచుకొని, తగిన వెలను చెల్లించాడు. మన తరపున తన జీవము నిచ్చుటకాయునంగీకరించెను. ఎంత గొప్ప భద్రత మనకున్నది ? ''మరణచ్ఛాయుల లోయుగుండా, నేను సంచరించునప్పటికిని నేను భయపడను. ఎందుకనగా నీవు నాకు తోడైయుందువు.'' ఎంతో గొప్ప రక్షణ !

ఆయున మన తరవున వాదించెను. మనము దోషులముగా రుజువు చేయుబడితిమి. మన స్థానములో ఆయున నిలువబడి శిక్షననుభవించెను. పాపమును తనపై వేసికొనెను. తన రక్తమును చిందించి, తన స్వంత జీవమును క్రయధనముగా చెల్లించెను. ఆయున జీవమును తిరిగి మనకిచ్చెను.

కేసుకొట్టివేయుబడినది. కృపగల దేవుని త్యాగము వలన పాపము మానవునిపై ఇక లేదు. నామాట విని, నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు, మరణములోనుండి జీవములోనికి దాటియున్నాడని యేసు చెప్పెను.

కేసు రద్దు అయినది ! ఇక కేసులేదు - ఆమేన్ -

మరణము తలుపువరకూ వచ్చి వెనుదిరిగిపోవుచున్నది. గురుతు కన పడుచున్నది. అది దేవుని జీవము. మొదటి మానవుడు దేవుని కుమారుడుగా సృష్టింపబడెను. అయితే ఆ కుమారుడు తన భార్యమాట విని, దేవుని కవి ధేయుడై చెడిపోయెను. ఆ స్త్రీ భర్తమాటకు బదులుగా దయ్యము మాట విన్నది. వారిద్దరు చెడిపోవుటయే కాదుగాని, సర్వసృష్టియూ అపవిత్రపరచ బడినది. ఆతోటమధ్యనున్న చెట్టు ఫలము అంటరానిది. అయితే దానిని తాకినందున వారు పాపముద్వారా లోకములో తమ సంతతిని వ్యాపింప చేసిరి. మానవజాతియంతయూ పాపములో పుట్టినది.

వారు పాపమునుండి విడుదలనొందు మార్గములేదు. అందుకే దేవుడు దిగివచ్చెను. తిరిగి కుమారునిగా స్వాస్థ్యమను గ్రహించెను.

ఆయన మన వంటి వాడాయెను. నిజమైన గొర్రెపిల్ల ఆయనే. ఆ ఉద్దేశ్యమాయన మనస్సులో ఆదినుండియూ ఉండినది. ఆ బలి ఛాయయే ఏదెనుతోటలో కనపడినది.

రక్తపు గురుతుక్రిందనున్న మనము, ఇక అన్యులము కాము, కాని దేవుని కుమారులమును, కుమార్తెలమునై యున్నాము. యేసుక్రీస్తు యొక్క గొప్ప బలియాగము ద్వారా, దేవునితో మనందరమును జతపరచ బడి, ఏకమైయున్నాము.

ఈ శరీరములో నాటబడిన బీజము నశించునదై యున్నది. కాని ఆయన వచ్చి, నిత్యజీవ బీజమును వెదజల్లెను. పునరుద్ధాన దినమున ఆ నిత్యజీవ విత్తనము కలిగిన ప్రతి ఆత్మను ఆయన తిరిగి లేపును.

ఆ విధమగు ఆత్మ నశించదు. దానిలో జీవమున్నది. దేవునికి చెందిన పరిశుద్ధాత్మ గుర్తు అట్టి శరీరములోనున్నది. అది ఆయన సొత్తు. గనుక దానిని నశింపచేయడు.

పరిశుద్ధాత్మయే మనగురుతు. కాబట్టి, పరిశుద్ధాత్మను కల్గియున్న వ్యక్తి మరణమునుండి జీవములోనికి దాటియున్నాడు. అట్టి ఆత్మకు నాశ నము లేదు.

దేవునివలన పుట్టినవాడు పాపము చేయడని బైబిలు చెప్పుచున్నది. ఎందుకనగా దేవుని బీజము అట్టివ్యక్తిలో నుండును. ఆమేన్! పాపస్వభావములేని దైవబీజము అతనిలో నున్నపుడు ఇక పాపమెట్లు చేయగలడు? అసాధ్యము!

క్రీస్తు నందున్నవాడు నూతనసృష్టి. పరలోక కోరికలు, తలంపులు కల్గి జీవించును. గురుగునుండి గోధుమగింజకు మార్చబడియున్నాడు. ఇంతకు ముందుండిన కోరికలు, ఇచ్చట ఇపుడుండవు.

ముందుకుసాగమని ఆజ్ఞ వచ్చునంతవరకూ, ఇశ్రాయేలు, రక్తము క్రిందనే నిలచి యుండినది. దానిక్రిందనుండి బయటకు పోవుటకు వీలు లేదు. ఒక్కసారి దానిక్రిందనున్న వారందరూ ముద్రింపబడిరి. అర్ధరాత్రి యగువరకూ, బూరధ్వనులు వినబడువరకూ వారు అక్కడే నిలచియుండిరి అవి వినబడినపుడు వారు తమ సామగ్రితో, వాగ్దాన దేశమునకు బయలు దేరిరి.

పరిశుద్ధాత్మచే ముద్రించబడిన వ్యక్తికూడ అట్లే యుండును. ఏ ప్రమాదమును అతని సమీపించదు. అతని జీవితమును భద్రతతో ముద్రించబడి యుండును. అతడెక్కడ నటచుచున్నప్పటికిని, ఏపని చేయుచున్నప్పటికిని, ఎవరితో మాట్లాడుచున్నప్పటికిని, తన గురుతును మరువక యుండును– ఆమేన్!

మరణము సమీపించినప్పటికిని, ఏ కీడునకు నేను భయపడను, నీవు నాకు తోడై యున్నావని చెప్పును. అంత్యదినమున దేవుడు తనను లేపునను పునరుద్ధాన నిరీక్షణ కల్గియుండును.

రక్తమును చూచినపుడు ఆయన దాటిపోవును. గురుతు లేనిదే నిబంధన లేదు. నిబంధనకు సూచనయే గురుతు. దేవుడు వారితో నిబంధన చేసి యుండెను.

తలుపుల మీద రక్తములేని యూదుడు సున్నతిపొందియున్ననూ ఫలితములేదు. రక్తము చూచినపుడు మాత్రమే రక్షణయున్నది. సున్నతి వలన లాభములేదు.

నీవు బాప్టిస్టు లేక ప్రెస్బిటేరియను లేక మెతడిస్టు మరే ఇతరశాఖ సభ్యత్వము పొందియున్ననూ లాభములేదు. నీ తల్లిదండ్రుల సంఘములో యున్ననూ, నీకు ఫలితము లేదు. నీవు బ్రెన్‌హాం టెబర్నికల్‌కు చెందిన వాడవైననూ ఫలితము లేదు.

"నేను యూదుడను. యెహోవాను నమ్ముచున్నాను" అనిచెప్పి నప్పటికిని ఆ మరణదూత ఆగదు.

"నేను క్రైస్తవుడను. పుట్టినప్పటినుండి ఏపాపం చేయలేదు. ఏ అబద్ధం ఆడలేదు" అని చాలామంది చెప్పుచూ యుంటారు.

అట్టిమాటలవలన ప్రయోజనం శూన్యం. నీవెవరివై యున్నప్పటికిని, ఏమైయున్నప్పటికిని, దేవుని ఉగ్రత రాకమానదు. నీపాపములే నిన్ను పట్టి ఇచ్చును.

పాపమనగా నేమి? అవిశ్వాసమే. వర్తమానమును నీవు నమ్ముట లేదు. వాక్యసత్యమును నీవు నమ్ముట లేదు.

రక్తపు గురుతులేని యూదుని ఇల్లు ఉగ్రతకు గురియగును. ఆత డెంత మంచివాడయినప్పటికిని, ఎంత సద్భక్తిగల వాడయినప్పటికిని, ఆ ఘడియకివ్వబడిన వర్తమానమును అంగీకరించి, విధేయుడు కావలెను.

"కాల్చబడుటకు నా శరీరమిచ్చినప్పటికిని, కొండలను పెకలించు విశ్వాసము నేను కల్గియున్నప్పటికిని, నాకున్నదంతయూ పేదలకు పంచి ఇచ్చినప్పటికిని, మనుష్యుల భాషతోను, దేవదూతల భాషతోను నేను మాట్లాడు చున్నప్పటికిని, ఆ గురుతు లేనంతవరకూ నేను వట్టి వాడనే." అని పౌలు పలుకుచున్నాడు.

ఆ గురుతు ప్రేమయే. దానిని గూర్చి నేను మాట్లాడుచున్నాను. నీవు రోగులను స్వస్థపరచువాడవేకావచ్చు. దయ్యములను వెళ్ళగొట్టు ధీరు డవేకావచ్చు. ఎన్నో ఘనకార్యములు నీవుచేసియుండవచ్చును. ఈ గురుతు లేనట్లయితే నీవు ఉగ్రతకుపాత్రుడవే.

నీవు గొప్ప విశ్వాసివేకావచ్చు. ప్రసంగపీఠములెక్కి గొప్ప ప్రసం గాలు చేయవచ్చు. అయినను ఈ గురుతులేని నిన్ను ఆ దినమున ఆయన

చూచి, అక్రమముచేయువారలారా! నాయొద్దనుండి తొలగుపోవుడి. మిమ్ము నేనెరుగనని చెప్పును.

గురుతును చూచినపుడు ఆయన దాటిపోవును. దేవుడు దానిని కోరుచున్నాడు. ఇదే ఈ సాయంకాల వర్తమానము.

సాతానుకూడా దేవుని వలెనే ఎన్నో సాక్ష్యములు, రుజువులు చూపించుచు లోకమును భ్రమపరచుచున్నది. అయితే ఈ ఘడియలో దేవుడు తన గురుతు ద్వారా తన్ను తాను రుజువుపరగుకొనుచున్నాడు. యేసు నిన్న నేడు నిరంతరము ఏకరీతిగాయున్నాడని వాక్యము కూడా రుజువుపరచుచున్నది.

దేవుని గురుతు కల్గియున్న వ్యక్తి వాక్యమును త్రోసిపుచ్చక, ఉన్నది ఉన్నట్లుగా అంగీకరించును.

రక్తములోనున్న జీవమే పరిశుద్ధాత్ముడు. పరిశుద్ధాత్మయే ఒక గురుతుగానున్నది.

నీవు క్రిందికి, మీదకు బాగా ఎగరవచ్చును. ఎన్నో సంఘాల్లో చేరియుండవచ్చును. ఎన్నో మంచి కార్యములు చేసియుండవచ్చును. కాని ఆ రక్తపు గురుతులేకుండా నీవెన్ని చేసినను, అవి నిష్ప్రయోజనములే. ఇది సంధ్యావర్తమానము.

లూథర్ దినములలోనిది, వెస్లీదినములలోనిది ఇపుడు పనికిరాదు.

సంధ్యావర్తమానమును ప్రకటించుచూ మోషే వీధులలో తిరిగెను. గొర్రెపిల్లను వధించుడని వారికి చాటించెను. ఇశ్రాయేలు సమాజమంతయూ, ఆ రక్తముతో తమ్మును గుర్తింపచేసికొనవలెను. తలుపులపైన, ద్వారబంధపు కమ్ములపైన ఆ రక్తమును చల్లవలెను. ఆ గురుతును చూచి, సంహారదూత దాటిపోవును.

ఆ రోజున రక్తము గురుతుగా నుండెను. నేడు పరిశుద్ధాత్మయే గురుతుగా నున్నది. యేసురక్తము చిందింపబడిన తరువాత, పెంతుకోస్తు దినమున ఆ గురుతు గొప్ప సుడిగాలివలె వచ్చినది. అపొస్తలులందరూ దానిచే ముద్రింపబడిరి. పాపక్షమాపణ నిమిత్తము యేసుక్రీస్తు నామమున

బాప్తిస్మము పొందిన ప్రతివానికిని పరిశుద్ధాత్మ అను ఈ గురుతు అనుగ్రహింపబడునని వాగ్దానము నొక్కి చెప్పుచున్నది. మరణమునుండి జీవము లోనికి దాటిపోయెదవు! ఆమేన్!

యూదా సంఘము విచ్ఛిన్నమయినది. అన్యులు దానిని ఆక్రమించుకొనిరి. అదియే నేడు వధువుగా సిద్ధపడుచున్నది. గురుతులేనిచో, నిబంధనకు విలువ ఉండదని దీనివలన స్పష్టమగుచున్నది. నమ్మినవాడు వాక్యమును వెంబడించును. వాక్యమును వెంబడించనివాడు అవిశ్వాసియే!

సున్నతివలన ఫలితము లేదు. ఇవన్నియూ అవసరమే కాని పరిశుద్ధాత్మని గురుతుని నీవు ఖచ్చితముగా కల్గియుండవలెను.

ఒక గొప్ప పండితుడు ఒకసారి నావద్దకు వచ్చి, "బ్రెన్‌హాం! అబ్రహాము దేవుని నమ్మినందువలన నీతిమంతుడుగా ఎంచబడెను. కాబట్టి దేవుని నమ్మితే చాలు. అంతేకదా మానవుడు చేయుకలిగింది?" అని ప్రశ్నించాడు.

అందుకు నేను ఆయనతో "అది నిజమేనండీ! బైబిలుకూడా దానిని గూర్చి చెప్పుచున్నది. నీవన్నది సరియే. కనాను దేశమును వేగుచూచుటకై వెళ్ళిన ఆ పన్నెండుమంది చాలా విశ్వాసంతో ఆ వాగ్దాన భూమిలోనికి చొచ్చుకొని పోయారు కాని ఆ సరిహద్దు దగ్గరకే వచ్చేటప్పటికి వారు అవిశ్వాసులై పోయారు. మీరుకూడా అంతే. అంతాబాగానే ఉంటుంది కాని, దానిదగ్గరకు వచ్చేసరికి వెనక్కు వెళ్ళిపోతారు. నమ్మినప్పటినుండి నీవు పరిశుద్ధాత్మను పొందితివా? అబ్రహాముయొక్క విశ్వాసమును దేవుడు గుర్తించెను. సున్నతిని దేవుడు అబ్రహామునకు గురుతుగా అనుగ్రహించెను. ఆ సున్నతి యేదేవుని గుర్తింపునకు చిహ్నముగా నున్నది. ఆ విధముగా దేవుడు అబ్రహాముయొక్క విశ్వాసమును గుర్తించెను. విశ్వాసులకు పరిశుద్ధాత్మను దేవుడు గురుతుగా అనుగ్రహించెను. ఇది దేవునియొక్క వాగ్దానమై యున్నది.

అందువలననే నేడు సున్నతిని ఒక గురుతుగా దేవుడు పరిగణించుట లేదు. అందువలననే యూదులపట్ల దేవుని నిబంధన నిరర్ధకమగుచున్నది. నీవెంతగొప్ప బైబిలు వేదాంతివయినప్పటికిని, నీకు ఈ గురుతు మిక్కిలి అవసరం.

వధింపబడిన ఆ గొర్రెపిల్ల రక్తము తలుపులపైన చల్లబడవలెను లేనిచో గుర్తింపు ఉండదు.

ఆయన జీవము నీలోనున్నట్లుగా పరిశుద్ధాత్ముడు సూచించుచున్నాడు. ఇశ్రాయేలు సంఘమునకు సాదృశ్యముగానున్నది. వాగ్దానభూమిని అది సమీపించుచున్నది. అక్కడకు ప్రయాణము చేయుచున్నది. రక్తముక్రింద నుండనిచో అది నశించును.

నీవు సువార్త బోధిస్తూయుండవచ్చును. దయ్యములను వెళ్ళగొట్టి యుండవచ్చును. భాషలతో మాట్లాడుచూయుండవచ్చును. చప్పట్లుకొడుతూ, ఆత్మలో డాన్సువేస్తూయుండవచ్చును. కాని ఆ గురుతు లేనట్లయితే అంతా శూన్యమేనని జ్ఞాపకముంచుకొనుము.

ఇది నిజమేనని పౌలు చెప్పుచున్నాడు. దేవదూతల భాషతోను, మనుష్యభాషలతోను నేను మాట్లాడినప్పటికిని, బీదలను పోషించుటకై నాసర్వస్వము అర్పించినప్పటికిని, కొండలను పెకలించు గొప్ప విశ్వాసము కల్గియున్నప్పటికిని, ప్రేమలేనివాడనయిన, నేను వట్టివాడనే నీ మంచితనము, నీ గొప్పతనము, దేవుని ఉగ్రతను అడ్డగించజాలవు. గురుతలేనట్లయితే ఉగ్రత కుమ్మరింపబడును.

యేసుక్రీస్తు అర్పించిన జీవమునకు, పరిశుద్ధాత్మ గురుతుగానున్నది. నీవు దానిని పొందుకొనవలెను.

ఒక్క ఆదివారము మాత్రమే కాదుగాని, దివారాత్రులు నీవు ఆ గురుతును మోసికొనిపోవుచుండవలెను. ఎల్లవేళల ఆ గురుతును నీవు కల్గియుండవలెను.

రక్తము మీకు గురుతుగా నుండును. మీ తండ్రి గొప్ప బోధకుడై యుండవచ్చును. మీతల్లి మహాపరిశుద్ధురాలయి యుండవచ్చును. మీ తల్లిగాని ఎవరిలెక్క వారు ఒప్పచెప్పుకొనవలెను. ఒకరిది మరొకరికి సంక్రమించదు. దేవునికి మనుమలు లేరు. ఆయున తండ్రియై యున్నాడు. నీవు ఆ తండ్రికి జన్మించవలెను. ఆయున తీర్పుతీర్చు దేవుడై యున్నాడు. ఆయన ఉగ్రత భయంకరము!

అయితే ఆయన మంచితనమువలన, నీవు పాపమునుండి విడుదల కాబడి, పరలోకమునకు వెళ్ళు అర్హతను నేడు పొంది యున్నావు. ఆయన మాటను విశ్వసించని వానికి నిత్యనాశనము కాచుకొని యున్నది. ఆయన వాక్యమును నమ్మినపుడు, నీపై గురుతు ముద్రింపబడును.

ఆ రాత్రి ఐగుప్తు దేశమును మరణము సమీపించనై అది భయంకర సమయము. వారి పండుగలను, వారి ఆరాధనలను దేవుడు దర్శించి యుండెను. వారిమధ్య ఆయన తన అద్భుత, ఆశ్చర్య కార్యములను చూపించియుండెను.

దేవుడు తన కృపను వారికి చూపించెను. వారికొక తరుణమును దేవుడను గ్రహించెను. ప్రవక్తనోట దేవుడు తనమాటనుంచి, తనకార్యము లను జరిగించెను. వారు ఈ ఆశ్చర్య కార్యములను చూచిరి. కనుకనే దేవుని మాటను వారు తృణీకరించలేదు. దేవుని మాటలనే మోషే జనులకు అందించెను.

వారు మోషేను ఒకదేవునిగా నెంచిరి. మోషే ఒకదేవుడుగా నుండు నని యెహోవాయే చెప్పెను. అహరోను ఒకప్రవక్తగానుండి మోషేను వెంబడించెను. మోషేలో దేవుడుండెను. అందువలననే జనులు మోషేను వెంబడించిరి. అతడు చెప్పిన ప్రతిమాటయు నెరవేరెను. ఐగుప్తుకూడా ఆ గొప్ప కార్యములను చూచెను. దేవుని మంచితనమును, దైవ స్వస్థతను వారు చూచిరి.

మాంత్రికులు మోషేను అనుకరించబోయిరి. యన్నే, యంబ్రే అను వారు మోషేకు వ్యతిరేకముగా నిలచిరి. వారు కొద్దిసేపు మాత్రమే మోషేను అనుకరించిరి గాని, తుదకు వారు విఫలులై, తమ అశక్తతను వెల్లడిచేసిరి

ఆ విధముగానే ఈ చివరి దినములలో జరుగునని బైబిలు చెప్పుట లేదా ? మనుష్యులు వక్రబుద్ధిగలవారై, సత్యమును అంగీకరించని భ్రష్ట మనస్సుతో, ప్రవర్తించు ఘడియ వచ్చియున్నది. గురుతుతో నీవు నిలక డగానుండి ఎదురునిలబడుము ! ఆ విధముగా నుండుటకే దేవుడు మనలను ఏర్పాటు చేసికొని యున్నాడు.

మరణము విలయుతాండవము చేయుచున్న సమయములో దేవుడు వారికి తన కృపను జూపెను. తన శక్తిని, సూచనల ద్వారా వెల్లడిచేసెను.

ఆయన వాక్యమును గట్టిగా పట్టుకొని నిలువుము ! ఎటూ కదలవద్దు ! దానితోనే నిలచియుండుము !

కడవరి దినములలో ఏమి సంభవించునని దేవుడు చెప్పెను ? ఎన్నో అద్భుతకార్యములను జనులు చూస్తూన్నారు. కాని వర్తమానమును నమ్మి, మారుమనస్సుపొందుట లేదు. అక్కరలేనట్లుగా వెళ్ళిపోవుచున్నారు. రానున్న తీర్పును ఈ విషయములు సూచించుచున్నవి. తీర్పు జరుగు కాలము సమీపించియున్నది. తీర్పునకు ముందు కృపయుండును.

ప్రతి ఆత్మీయ సూచనయు దేవునినుండి కల్గుచున్నది. ఆత్మీయ సంఘటనలు, దేవునినుండి వచ్చుచున్న సూచనలే. అకస్మాత్తుగా ఏదీ జరుగుట లేదు. మనలను మెళకువ పరచుటకే ఈ సూచనలు కనబడు చున్నవి.

నోవహు ఆ తరమునకు ఒక సూచనగా నుండెను. ఏలీయా, యోహాను లుకూడా ఆ విధముగానే యుండిరి. ఈ వర్తమానముకూడా ఒక సూచనయే. ప్రతి సూచనకు ఒక అర్థమున్నది. జరుగుచున్న ప్రతిది ఒక భావమును స్పష్టము చేయుచున్నది.

ఇట్టి వర్తమానము మరేకాలములోను వినపడియుండలేదు. లూథర్ దినములలోగాని, లేక వెస్లీ దినములలోగాని, లేక పెంతెకోస్తు దినములలో గాని, ఈ వర్తమానము వినబడి యుండలేదు. మనము అంత్యదినములలో నున్నాము. ఈ వర్తమానము అంత్యదినపు బైబిలు వాగ్దానము. సోదర సోదరీలారా ! వేగమే గురుతు క్రిందికిరండి !

ఊహలతో జీవించవద్దు. ఆ గురుతును కల్గియున్న నిశ్చయత పొందుము. క్రీస్తు యేసునకున్న మనస్సు మీరును కల్గియుండుడి ! లోకమును విసర్జించి, క్రీస్తు యొక్క ఆశను కల్గియుండుము ! క్రీస్తే నీ హృదయవాంఛగానుండవలెను.

నమ్మిన వారి వలన ఈ సూచకక్రియలు జరుగునని యేసు పలికెను. వారే విశ్వాసులు.

ఈ వర్తమానమునకొక సూచనమైయున్నది. ఈ జనులకిది సూచనయైయున్నది.

నీవు దీనిని గ్రహించితివా ? టేపుల ద్వారా సర్వలోకమునకు ఈ వర్తమానము వినబడుచున్నది. ఇట్టి సమయము మరెన్నడునూ రాలేదు.

ఈ సమయమునకై దేవుని సిద్ధపాటును గుర్తించండి ! మనకు దృష్టాంతములుగా నుండుటకే ఈ కార్యములన్నియు సంభవించుచున్నవి. దేవుడు ఐగుప్తునకు తీర్పు తీర్చబోవుముందు సిద్ధపడెను. ఆయన క్రమమెన్నడూమారదు. మొదట ఆయన తన వాక్కుతో ఒక ప్రవక్తను పంపెను. వర్తమానముతో తన జనులను ఆయన హెచ్చరించెను.

ఆ తరువాత తన ప్రవక్తగుర్తింపునకై అగ్నిస్తంభమును పంపెను.

మూడవదిగా ఆయన గురుతును పంపెను. ఈ గురుతు భద్రతకు హామీగానున్నది.

అగ్నిస్తంభముద్వారా ఆ దేవుని ప్రవక్త గుర్తించబడి రక్తపు గురుతుద్వారా వారిని ఆయన భద్రపరచెను. రక్తపు గురుతు క్రిందనున్న వ్యక్తినే ఆయన చూచును. ఎందుకనగా, రక్తపుగురుతు క్రిందయున్న వ్యక్తి, వర్తమానమును, దేవుని ప్రవక్తను, విశ్వసించినాడన్నమాట. ఆయన ఆజ్ఞాపించిన బలిని అంగీకరించినందున, జీవము వచ్చియున్నది.

నీవుకూడా రక్తముక్రిందనే యున్నావు. అగ్నిస్తంభపు శక్తిని నమ్ముము !

నమ్మిక యుంచినంత మాత్రమున సంతృప్తిపడవద్దు. మేలుచేయుట ఎరిగిన వ్యక్తి దానిని చేయవలెను. లేనిచో అది పాపమని బైబిలుబోధించుచున్నది. విశ్వాసముంచినవ్యక్తి దాని ప్రకారము నడుచుటకూడా నేర్చుకొనవలెను.

హెబ్రీ 6 వ అధ్యాయములో యేసు ఇట్లు చెప్పెను. ''ఒకసారి వెలిగింపబడి, పరలోక సంబంధమైన వరమును రుచిచూచి, పరిశుద్ధాత్మలో పాలివారై, దేవుని దివ్యవాక్యమును, రాబోవు యుగ సంబంధమైన శక్తుల ప్రభావమును అనుభవించినతరువాత, తప్పిపోయినవారు తమ పేష ...

ములో దేవుని కుమారుని మరల సిలువవేయుచూ, బాహాటముగా ఆయనను అవమాన పరచుచున్నారు.''

పరిశుద్ధాత్ముడే నేడు గురుతుగా నున్నాడు. క్రీస్తుద్వారా నీవు దేవునిలో దాచబడి, పరిశుద్ధాత్మద్వారా ముద్రించబడి యున్నావు. క్రీస్తు మనస్సు నీలో యున్నది.

వాక్యము, క్రీస్తు ఒక్కటే. వాక్యమే దేవుడై యుండెను.'' నా యందు మీరును, మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది ఇష్టమో అది అడుగుడి. మీకు అనుగ్రహించబడును'' అని యేసు పలికెను.

దేవుని వాక్యము మోషే నోటినుండి మాట్లాడగా, కప్పలు, పేలు సృష్టింపబడినవి. ఆమేన్ !

ఇశ్రాయేలు ఐగుప్తునుండి బయలుదేర వచ్చుచున్నట్లుగా, నేడు వధువు, సంఘమునుండి బయలుదేరి వచ్చుచున్నది. సంఘము ఐగుప్తులో అనగా లోకములో, పాపములో యున్నది. కాని వీరికి గురుతు చాలా అవసరమైనది. అది వారికి రక్షణగా నున్నది. దానిని వారు ప్రేమించిరి. గురుతు లేని విశ్వాసము చెల్లదు.

వాగ్దాన దేశమును స్వాధీనము చేసికొనుటకై వారి సిద్ధపాటును చూడండి ! ఏర్పరచబడిన వారికొరకు ఆయన ఒక దేశమును సిద్ధపరచి యుంచాడు.

గొప్ప అద్భుత కార్యములలో మోషే తన పరిచర్యను ఇశ్రాయేలు వారిమధ్య ప్రారంభించినతోడనే, ఐగుప్తులోనున్న వారందరూ గోషేనులో కూడుకొనిరి. ఎందుకనగా జరుగనై యున్న గొప్ప సంభవమును ముందుగానే వారు ఊహించ కలిగిరి.

తూర్పునుండి, పశ్చిమమునుండి,
సుదూర దేశములనుండి వారు వచ్చుచుండిరి

(ఈ పాట మీరు విన్నారా ?)

రాజు అతిధులుగానుండి, విందు చేయుటకై,
ఆ యాత్రికులు ఆశీర్వదింపబడిరి.
ఆయన స్వరూపము

దైవ ప్రేమతో ప్రకాశించుచున్నది.
ఆయన కృపద్వారా పాలిభాగస్తులయినవారు ధన్యులు
ఆయన కిరీటములో వారు రత్నములై ప్రకాశించెదరు.
యేసు త్వరగా వచ్చుచున్నాడు,

మనకిక శోధనలుండవు.
ఈ క్షణమున యేసు వచ్చినట్లయిన
పాపమునుండి విడుదల నొందినవారు
సంతోషముతో గంతులు వేయుదురు

పాపదాస్యములో నున్న వారికి నిరాశ, నిట్టూర్పు;
మహిమలో వచ్చుచున్న యేసును
మధ్యాకాశములో కలుసుకొందము !
గురుతును కల్గియుండుము. అంత్యదినమున లేపబడెదవు.

జనులు గోషెనులో కూడుకొని యున్నారు. ఏదో జరుగనై యున్నదని వారు గుర్తించిరి. అందుకే వారు తేనెటీగలు కూడుకొనినట్టుగా కూడుకొనుచున్నారు.

పరిశుద్ధాత్ముడు ప్రజలను ప్రోగుచేయును. జతలు, జతలుగా ఆ దినమున నోవహు ఓడలో ప్రవేశించినవి. ప్రవేశించినవి తప్ప, మిగిలినవి మరణించినవి. వర్షము కురియ నున్నదని అవి గుర్తించినవి. వారి అంతరంగములో ఏదో ప్రేరేపించినది. అదొక్కటే సురక్షిత స్థలమని అవి తెలిసికొనినవి. దానికి సూచనగా ఆయన ఓడను పంపియున్నాడు. జతలు జతలుగా అవి ఓడలో ప్రవేశించి రక్షింపబడినవి. ఓడకు వెలుపలనున్న సమస్తజీవులు నశించినవి.

రక్తపు గురుతులేని జనులందరూ మృతిపొందిరి. పరిశుద్ధాత్మ గురుతు క్రిందలేని ప్రతివ్యక్తి నశించును. సంఘసభ్యత్వము, సద్గుణములు కల్గి

యున్నంత మాత్రమున రక్షింపబడుదువను మాట అబద్ధం. అట్టి వారెం దరో నోవహు దినముల్లో నుండిరి. మోషేదినములలోకూడా అట్టి వారుండిరి. అయినను వారు నశించిరి.

ఓడలో ప్రవేశించని వారికి మరణము తప్పనిసరి. క్రీస్తు అను ఓడ లోనికి రానివారందరూ నశించి పోవుదురు. ఒకే ఆత్మద్వారా, మనమంద రము ఒక్కశరీరములోనికి బాప్తిస్మము పొంది యున్నాము. అదిమర్మమై యున్న క్రీస్తు శరీరము. ఆ శరీరములోనికి ఒక్క ఆత్మద్వారా మనం ముంచబడియున్నాం.

నీ తలుపుపై గురుతు యున్నది. ఎందుకనగా నీవు క్రీస్తులో నున్నావు, నీకు ప్రతిగా ఆయన బలియాయెను. నీకొరకు ఆయన శిక్షను భరించెను

నీవు దేవుని బిడ్డగా తీర్చబడి యున్నావు గనుక సురక్షితంగా జీవించ వచ్చును. ఆత్మద్వారా ఆయన శరీరంలో భాగమై యున్నావు

రక్తపు గురుతు క్రిందనుండుటకై ఐగుప్తుదేశములోనున్న ఇశ్రాయే లీయులందరు ఒక చోట కూడుకొనిరి. తమ శాఖలను, సంస్థలను విడచి ఒక చోటవోగయిరి.

అగ్నిస్తంభము వారికి ప్రాతినిధ్యము వహించెను. ఒకరికొకరు తెలియపరచుకొని, దేవుని సూచనను గుర్తించ మొదలిడిరి. తీర్పు సమీప ములోనున్నదని వారు గ్రహించిరి.

''మీ తలుపులపై రక్తమును గురుతుగా ఉంచుకొనుడని'' ప్రవక్త స్వరము చెప్పెను. గొర్రెను వధించి, రక్తముతో తమ గృహములను అలం కరించుకొనిరి. ఎందుకనగా మరణము ఆసన్నమగుచున్నదని ప్రవక్త హెచ్చరించెను.

రక్తపు గురుతులేని గృహములో, ఈ దినమున ఆత్మీయ మరణము సంభవించనై యున్నదని దైవజనుడనైన నేను పలుకుచున్నాను. సంఘం లన్నియూ ఒకే సమితిగా ఏర్పడబోవుటకై ఆలోచన చేసికొనుచున్నవి. తిరిగి కాతలిజంలోనికి అందరూ పోవుచున్నారు. కాని నిజమైన, నూతన

జన్మానుభవము కల్గినవారు మాత్రము ఆ కూటమిలో చేరక నిలచియుందురు.

పెంతెకోస్తువారు అందులో చేరిపోయియున్నారు. వారు చనిపోయిరి. వారు నశించిపోయిరి. క్రీస్తును తలుపు బయట నుంచిరి. వారు భాషలు మాట్లాడుట యందుసే తమ కాలమును గడుపుచున్నారు. భాషలు మాట్లాడితే చాలునని తలంచుచున్నారు.

భాషలు మాట్లాడుట యందు నమ్మికయుంచవద్దు. రక్తపు గురుతు, పరిశుద్ధాత్మ గురుతు అసలు నీకున్నదా లేదా అనునది చూచుకొనుము! యేసుక్రీస్తు వ్యక్తిత్వము, ఆయన జీవము నీలో యుండవలెను. క్రీస్తులో నీవు ఏకమైయుండవలెను. నీద్వారా ఆయన జీవించుచుండవలెను.

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 10వ అధ్యాయము, 26వ వచనం నుండి చదువుకొందము.

మనము సత్యమునుగూర్చి అనుభవ జ్ఞానమును పొందిన తరువాత బుద్ధిపూర్వకముగా పాపముచేసినయెడల పాపములకు బలి ఇకను ఉండదు. గాని న్యాయపు తీర్పునకు భయముతో ఎదురుచూచుటయు, విరోధులను దహింపబోవు తీక్షణమైన అగ్నియు నికను ఉండును. ఎవడైనను మోషే ధర్మశాస్త్రమును నిరాకరించిన యెడల, ఇద్దరు, ముగ్గురు సాక్షుల మాటమీద కనికరింపకుండా వాని చంపించుదురు.

ఇట్లుండగా దేవుని కుమారుని, పాదములతో త్రొక్కి, తాను పరిశుద్ధ పరచబడుటకు సాధనమైన నిబంధన రక్తమును అపవిత్రమైనదిగా ఎంచి, కృపకు మూలమగు ఆత్మను తిరస్కరించినవాడు ఎంత ఎక్కువైన దండనకు పాత్రుడుగా ఎంచబడునని మీకు తోచును?

సోదరులారా! సిగరెట్లు కాల్చు అలవాటును దేవుడు మీనుండి తీసివేసి యున్నాడు. సోదరీలారా! పురుషబట్టలు వేసికొనకుండా, జుట్టును పెంచుకొనునట్లు దేవుడు మీకు సహాయము చేసియున్నాడు. ఇంత చేసినను మీరు దేవుని రక్తనిబంధనను అపవిత్ర పరచినచో ఎంత గొప్ప శిక్ష కాచుకొని యున్నదో చూడండి!

ఆ వేగులవారు సరిహద్దులవరకు వెళ్ళిచూచారు. అయితే వారిని జయించుట చాలా దుర్లభమని తలంచారు. వారి యెదుట తాము మిడుతల వలె కనిపించినట్లుగా చెప్పారు. వారు అరణ్యములోనే నశించిపోయిరి. వారి సరిహద్దు విశ్వాసులు.

నీవు ఆ విధమైన విశ్వాసివిగా నుండవద్దు. వర్తమానమును నమ్మి విధేయుడవుకమ్ము ! క్రీస్తులోనికి రమ్ము ! చెప్పిన ప్రతి అక్షరమును విశ్వసించుము ! అది నీకు మేలుకరము. హృదయములో దానిని చేర్చుకొనుము. అప్పుడు క్రీస్తు జీవము నీలో యుండును. దానిని చూచినపుడు ఆ మరణదూత దాటిపోవును.

కడవరి కాలగురుతును మనము చూస్తున్నాము. పరిశుద్ధాత్మను ధిక్కరించిన వారు మృగపు ముద్రను కల్గియున్నారు. శిక్ష తరువాత వచ్చును.

సునాద సంవత్సరమున ఇశ్రాయేలీయుల మధ్య బూరధ్వని వినపడును. ఈ లేఖన భాగములో సగమును మాత్రమే యేసు చదివెను. ఎందుకనగా అంతవరకే అది ఆ దినమునకు సంబంధించి యున్నది. మిగిలిన వాక్యభాగము నేటిదినమునకు సంబంధించి యున్నది.

ఆయన ఆత్మ నేడు సంఘములో మాట్లాడుచూ యున్నది. ఇదే కడవరి ఘడియ. ప్రమాద చిహ్నమును సూచించు దీపములు వెలిగియున్నవి. సమయము సంకుచితముగా నున్నది. ప్రకృతిలో సూచనలు కానవచ్చుచున్నవి. సంఘములో సూచనలు కనపడుచున్నవి. అది లోకముతో పూర్తిగా కలిసిపోవుటను చూస్తూ యున్నాము. ఆకాశములో, సముద్రములో, రాజ్యములలో, సూర్యునిలో, చంద్రునిలో, నక్షత్రములలో, ఇంకా అనేక తావులలో సూచనలు కనపడు చున్నవి. కడవరి కాలసూచనగా పరిశుద్ధాత్ముడు ప్రజలమీదికి దిగి వచ్చుచున్నాడు.

లోతు దినములలో జరిగినట్లుగానే ఆయన శరీరధారిగా తన్ను తాను ప్రత్యక్షపరచుకొను చున్నాడు. అదే అగ్ని స్తంభమును మనము చూస్తూ యున్నాము. శాస్త్రజ్ఞులుకూడా ఫోటోలను తీసికొని యున్నారు అంత్యకాల సూచనలు అంతటనూ కనిపించు చున్నవి. నన్ను నమ్మనట్ల

యితే, సూచనలనయిననూ నమ్మండి ! నేను చెప్పిన వాక్యమునుగూర్చి అవి సాక్ష్యమిచ్చుచున్నవి.

దేవుడెన్నడూ మాటతప్పడు. నాద్వారా దేవుడు పలికినమాటలు సత్యములని ఇవి రుజువు పరచుచున్నవి. నా వర్తమానము నిజమని ఇవి సాక్షమిచ్చు చున్నవి. క్రీస్తు రెండవ రాకడకు ముందు నీ వర్తమానము వినబడునని ఆ నదిదగ్గిర దేవదూత చెప్పినమాట, ఈ రోజునఈ క్రియల ద్వారా రుజువగు చున్నది. నా మాటలకన్నా, ఈ క్రియలే బిగ్గరగా కేకలు పెట్టుచున్నవి.

జనములమధ్య, దేశములమధ్య గొప్ప కలవరమును నేము చూస్తు న్నాము. ఇశ్రాయేలు తన స్వగృహమునకు చేరియున్నది. ప్రపంచము అతి పురాతనమగు ఆరు నక్షత్రముల దావీదు పతాకము తిరిగి ఆకాశ వీధిలో రెపరెపలాడుచున్నది. ఇశ్రాయేలు దేశము, ప్రభుత్వమును ఏర్పాటు చేసికొన్నది. ఐక్యరాజ్యసమితిలో సభ్యత్వము పొందియున్నది. స్వంత ద్రవ్యమును ఏర్పాటు చేసికొని, అన్ని రంగములలోను ముందంజ వేయు చున్నది.

సమస్తము జరుగువరకు ఈ తరము గతించదని యేసు పలికెను. ఇశ్రాయేలు ఒక దేశముగా ఏర్పడిన ఆ దినమున ప్రభువుదూత నన్ను దర్శించెను.

సత్యమును ఏదియూ త్రోసివేయ జాలదు. నేను అబద్ధమాడుటలేదు. నేను చెప్పిన ప్రతిమాట సత్యమని దేవుడు రుజువు చేసెను. నేనుకూడా మీ అందరివలె ఒక మానవుడినని మాత్రం మీరు మరచిపోవద్దు. అయితేదేవుడే తన వాక్కును సాక్షములద్వారా రుజువు పరచుకొనుచున్నాడు.

చివరి ఘడియకు సంబంధించిన సంగతులను నేడు మనము చూస్తూ యున్నాము. ఆలస్యం చేయకుండా ఈ గురుతు క్రిందికి రండి !

ఈ సమయంలో జరుగుచున్న సూచనలు మనలను హెచ్చరించు చున్నవి. కాలము సంపూర్ణమైనది. మనమిప్పుడు ఒకరినొకరము ప్రేమించు కొనవలెను. ఒకరిపై ఒకరు చెడ్డమాటలేమియూ పలుకవద్దు. తప్పుచేసిన సహోదరునిగూర్చి ప్రార్థించండి ! దేవునితో మనమంతా ఐక్యపరచబడుదుం

సోదరీ సోదర భావముతో మనమంతా మెలగి భక్తిగా జీవించుదము దేవుని బిడ్డలవలె బ్రతుకుదం. ప్రేమ, దయ, దీనత్వములతో జీవించుదం. మన ఆలోచనల్లోనికి ఏదుష్టక్రియకు చోటియ్యవద్దు. అట్టి దుష్టతలంపు హృదయతలుపును తట్టుచున్నప్పటికిని దానికి మీరు చెవియొగ్గక, రక్తము గురుతును చూపించుచూ, ధైర్యముగా నిలచియుండుడి.

మరణదూత సమీపించుచున్న ఆ రాత్రి అనేకులు ఇశ్రాయేలీయుల వద్దకు వచ్చి, రండి! మనము ఏందుకు వెళ్ళి సంతోషించువము అని చెప్పి యుందురనుకొనుచున్నాను. వారు ఈ విధముగా చెప్పియుందురను చున్నాను. "మేము రక్తపు గురుతు క్రిందనున్నాము. కాబట్టి ఎక్కడికిని రాలేము. మేము మా సృష్టికర్తను మాత్రమే సంతోషపెట్టెదము. ఈ రాత్రి మరణము దేశము మీదికి రాబోవుచున్నది."

ఈ రోజున కూడా లోకములో మరణము నిలచియున్నది. తీర్పుకాచు కొనియున్నది. అణుశక్తులు, హైడ్రోజను శక్తులు దేశములను నాశనము చేయుటకై లేచిచూస్తున్నవి. అయితే దేవుడు తన సంఘమును ఈ గురుతు క్రిందికి నడిపించి, తన జనులను తప్పించి రక్షించగోరుచున్నాడు. అదొక్కటే నిన్ను పరలోక రాజ్యమునకు నడిపించగలదు. నీటివలన, ఆత్మవలన జన్మించితేనేగాని పరలోక రాజ్యములో ప్రవేశించజాలవు.

విశ్వాసులు లోకమునుండి వేరు కావలసిన సమయ మాసన్న మయి నది. ఈ విషయములను తేలికగా తీసికొనవద్దు. బైబిలు వర్తమానమును నమ్మండి. యేసుక్రీస్తును, ప్రేమించి, గౌరవించుడి.

పురుషులారా! మీ భార్యలను, గృహములను ప్రేమించుడి! మీ ఇంటి వారందరిని ఈ వధించబడిన గొర్రెపిల్ల రక్తము క్రిందికి తీసికొని రండి! ఇల్లంతయూ ఈ గురుతు క్రిందికి రావలెను. ఒకరినొకరము ప్రేమించు కొనుచూ, లోకమునుండి ప్రత్యేకించబడుదము.

గమనించండి! వారు వర్తమానమునుగూర్చి మాట్లాడుకొనుటయే కాదుగాని, ఆ వర్తమాన సారాంశమును తమకు అన్వయించు కొనిరి. మీరు కూడా ఆ పనిని చేయవలసి యున్నారు.

లోక వెఱ్ఱితనమును ఒకప్రక్కకు నెట్టివేసి, క్రీస్తురక్తములో జీవితములను శుద్ధీకరించు ఆవశ్యకత నేడు ఏర్పడియున్నది.

ఆ పని చేయనిచో నాశనము తప్పదు. పూర్ణహృదయముతో యేసుని విశ్వసించి, ఆయన శరీరములోనికి వచ్చి, సంపూర్ణులు కండి !

ఇశ్రాయేలీయులు గోషెనులో ఏకముగా కూడి రక్తము క్రిందికి వచ్చిరి. అంతేగాని వారు ఏదో క్రొత్తవిషయమును వినుటకై, లేక చూచుటకై ఆ స్థలములలో కూడుకొనలేదు.

సున్నతి పొందినందువలన తమకు రక్షణ లేదని గ్రహించి, రక్తముక్రిందకు వారు కూడివచ్చిరి.

అబ్రహాముతో దేవుడు చేసిన నిబంధన, రక్తముక్రిందికి వచ్చినపుడే ఫలవంతమయినది. వ్యక్తిగతముగా అందరూ ఆ రక్తముక్రిందికి వెళ్ళవలెను. ఏశాఖయూ నిన్ను రక్షించజాలదు. రక్తముక్రిందలేని ఏవ్యక్తియూ మరణమును తప్పించుకొనుట అసాధ్యం. క్రీస్తుకు వెలుపలనున్నవారందరూ నశించెదరు.

క్రీస్తులోనికి ఎట్లు రాగలవు ? 1కొరింథీ 12 : ఒక్క ఆత్మద్వారా క్రీస్తు శరీరములోనికి రాకల్గుచున్నాము.

పౌలు చెప్పినట్లుగా పరలోకమునుండి దేవదూత దిగివచ్చి బోధించినప్పటికిని, అది క్రీస్తు విరోధ బోధయైనట్లయిన నమ్మకూడదు.

క్రీస్తులోనికి రావలెను. ఇదే సరియైన వర్తమానము. ఆ గురుతుకు వెలుపలనున్న వ్యక్తిపట్ల దేవునికెట్టి బాధ్యతయూలేదు. గొప్పవాడయినను బీదవాడయినను, దాసుడైనను, స్వతంత్రుడైనను, స్త్రీయైనను, పురుషుడైనను, గురుతుక్రిందకు వచ్చి తీరవలెను. దానిక్రిందకు రానివారిని రక్షించు బాధ్యత దేవునికి లేదు.

"నేను సువార్త ప్రకటించును. ఎన్నో దయ్యాలను వెళ్ళగొట్టాను" అని నీవు దేవునితో చెప్పవచ్చును.

అయితే దానికి ఆయన జవాబు ఏమనగా, "అక్రమము చేయువారలారా ! నా యొద్దనుండి తొలగిపోవుడి. నేను మిమ్మును ఎరుగను." ఆ గురుతు క్రిందనున్న వారిని మాత్రమే ఆయన గుర్తించును.

పరిశుద్ధాత్మ నిబంధనను మాత్రమే ఆయన గుర్తించును. రక్షించబడి, బాప్తిస్మము పొందనంతవరకూ నీకు ఆ నిబంధనతో భాగముండదు. భాషలలో మాట్లాడుట, ఆత్మతో గంతులు వేయుట, నాట్యం చేయుట, మొదలగు వానిని దేవుడెన్నడూ గుర్తించడు. అన్యజనులు కూడా అట్టి పనులు చేయుట నేను చూచాను. మాంత్రికులు అంతకన్న గొప్పగాఎగిరిగంతులు వేయుట నేనెరుగుదును.

నేను పెద్దవేదాంతినను గర్వం నీకు ఉన్నదేమో ! అంతకన్న గొప్ప జ్ఞానము సాతానునకున్నది. ఆయన ఆ గురుతును మాత్రమే గుర్తించును. అదే నేటి వర్తమానము. యేసుక్రీస్తు నామమున ఆ వర్తమానమును చేర్చుకొనుము.

దీనికి మించినది మరొకటిలేదు. కాని సాతాను మరియొక సాధనమును నీకు చూపించుచుండవచ్చును. కొందరు ఫోనుల్లో ప్రేమ సంభాషణను కొనసాగించుటను వినుచున్నాను. అది నిజమైన ప్రేమకాదు. అది దయ్యపుప్రేమ. అవి సాతాను క్రియలు.

అది తుదకు మరణమునకు నడిపించును. దేవుడే నీ సంతోషము. దేవుడే నీ బలము. సత్యమును గ్రహించుము. అంతే చాలును. ఆయనలో సమస్తమును మనకు అనుగ్రహింపబడియున్నది. ప్రభుని వద్దనుండియే సహాయము వచ్చును.

క్రైస్తవులారా ! సంతోషము కావలెనంటే ఆయనవైపు చూడండి ! బలము కొరకు, సమాధానముకొరకు, ప్రేమకొరకు, జీవముకొరకు ఆయన వైపే మీరు చూడవలెను. తలుపుమీద నిబంధన గురుతు కనిపించును.

వ్యక్తిగతముగా నీసంగతిని నీవు గుర్తించుకొనుము ! నీ తండ్రి, లేక నీ తల్లి గొప్ప పరిశుద్ధురాలై యుండవచ్చును. దానితో నీవు సంతృప్తి చెందవద్దు. నీవు రక్తపు గురుతుక్రింద లేనట్లయితే ప్రమాద స్థితిలో

నున్నావు సుమా ! నీతండ్రి లేక తల్లి రక్షించబడుదురు కాని నీమాటేమిటి ? ఆ గురుతును చూచి ఆయన రక్షించును.

మీ కుమారులు బోధకులయినందువల్ల మీకేమియూ రాదు. వారు పరిశుద్ధులైనందువలన నీకేమీ ఒరగదు. నీ సంగతి నీవు తెలిసికొని దేవునితో సమాధాన పడుము !

నేను నాగురించి ఈ రోజున మాట్లాడుకొను చున్నాను. నాకు బిడ్డలు, సోదరులు, సోదరీలు, ఇంకా ఎందరో ఆత్మీయులు ఉన్నారు. వారందరూ రక్షించబడిన వారందరూ రక్షించబడిన వారుగా నుండవలెనని ఆశించు చున్నాను. లేనిచో వారు నశించి పోయెదరు. గురుతుక్రింద లేనివారికి పునరుద్ధానము లేదు.

అన్యురాలగు రాహాబను వేశ్య ఆ ఎర్రనిదారము క్రిందకు వచ్చుట వలన రక్షించబడినట్లుగా యెహోషువా గ్రంథములో చూడగలము. ఆఎర్రని దారముక్రిందకు రాహాబు కుటుంబీకులందరు వచ్చిరి. కాబట్టి వారు నశింపక రక్షింపబడిరి.

వారు దేవునియొక్క ఉగ్రతనుగూర్చి విన్నారు. దేవుడు చేయు చున్న సూచకక్రియలను, ఆయన జనులమధ్య జరుగుచున్న అద్భుత కార్యములను ఆమెవిని విశ్వసించినది. నాశనము చేయుదూత రానున్న సంగతిని వారు వినియున్నారు. యెహోషువాయే ఆ దూత. ఆ నాశనపు వరుసలో ఆ దేశముకూడా ఉన్నదని వారు గుర్తించారు.

ఈ వేశ్యయగు రాహాబు ఈ సంగతి విన్నది. వినుటవలన విశ్వాసం కలుగును. దేశములన్నియు ఇశ్రాయేలీయుల రాకవిని గుండెధైర్యమును పోగొట్టుకొన్నవని ఆమె చెప్పిన మాట పచ్చినిజం.

ఏర్పాట్లు చూచుటకై పంపబడిన వేగులవారిని ఆమె గౌరవించి, రక్షించినది. యెహోవాయే నిజమైన దేవుడని ఆమె సాక్షమిచ్చినది. ఆయన చేయుచున్న అద్భుత కార్యములను ఆమె విని ఆయునను గుర్తించినది. ఓగునకు దేవుడేమిచేసెనో ఆమె విన్నది. ఇంకా అనేక దేశములకు పట్టిన

గతిని గూర్చి ఆమె విన్నది. ఆయనను అంగీకరించిన వారు మాత్రమే రక్షించబడుదరని ఆమె విశ్వసించినది. ఆమె జీవించగోరినది.

దేవుని మహా కార్యములను గూర్చి యెరికో విన్నది. కాని వారు దేవుని హెచ్చరికను తృణీకరించి, ఆయన గొప్ప శక్తిని, సూచనలను చులకనగా చూచిరి. ఎఱ్ఱసముద్రమును ఎండిపోచేసి, ఇశ్రాయేలీయులను ఆరిన నేలను నడిపించిన సంగతిని వారు వినియున్నారు. కప్పలు, పేలు, జోరీగలు ఆయన సేవకుని మాట ద్వారా ఎట్లు సృజింపబడినవో వినియున్నారు. అందులో రహస్యమేమియూలేదు. ఇన్ని విన్ననూ వారు దేవుని నమ్మలేదు.

అయితే రాహాబు విని, అవిశ్వాసులతో నశించిపోకుండా తన్నుతాను సిద్ధపరచుకొనినది.

రానున్న తీర్పును ఆమె గుర్తించినది. దానినుండి తప్పించుకొను మార్గమును ఆమె వెదకి కనుగొన్నది. ఆ గొప్ప యెరికో గుంపు దేవుని ఉగ్రతను ఎదిరించజాలదని ఆమె ఎరిగియుండెను. అయితే ఆ యెరికో శాఖకు చెందిన వారందరూ, దానినే అంటిపెట్టుకొని కూర్చొన్నారు.

చాలా మంది ఈ దినమున కూడా ఆ జనులవలెనే తలంచుచున్నారు. "దేవుడంత పనిచేయడులే" అని అనుకొంటూన్నారు. సాతాను అవ్వకు ఆ విధంగానే చెప్పినది. అయితే చేయుదునని తాను చెప్పిన మాటను, ఆయన తప్పక నెరవేర్చును.

తిరిగి జన్మించిన వారి వలన ఈ సూచకక్రియలు జరుగునని యేసు చెప్పుచున్నాడు. ఈ క్రియల మూలముగానే ఆయన శిష్యులని మిమ్ము లోకము గుర్తించును.

ఆ యెరికో శాఖ నిశ్చింతగా కూర్చొన్నది. నాశనపు వరుసలో అది నిలబడియున్నది.

అయితే అక్కడ ఏర్పరచబడిన గుంపు ఒకటున్నది. ఆ గుంపు చెందినవారందరూ రాహాబు ఇంటిలోనికి వచ్చి తలదాచుకొన్నారు. వర్తమానము నందించు చిన్న సంఘముగా ఆ రాహాబు గృహము ఉండినది. దుష్ట

లతోపాటు నీతిమంతులు నశింపకుండునట్లుగా దేవుడు తన కృపను ఆ చిన్న గుంపుకు చూపించి యుండెను. ఈ దినముకూడా దేవుడు అదే కృపను చూపించుచున్నాడు. ఏదో విధముగా ఆయన వర్తమానము మీ వద్దకు వచ్చుచున్నది. అవిశ్వాసులతోపాటు రాహాబు నశింపక తప్పింపబడినది. ఇది దేవుని ఏర్పాటు.

దేవుని వర్తమానమును ఆమె విన్నది. ఆయన దూతలద్వారా కనుపరచబడిన సూచక్రియలను ఆమె విశ్వసించినది. ఎర్రని దారమును కట్టవలెనని ఆమెతో వారు చెప్పిరి. కట్టనిచో ఎవరునూ ఆమెను రక్షించలేరు.

కట్టపడియున్న ఆ గురుతును యెహోషువా గుర్తించి యున్నాడు. యెహోషువాద్వారా యెహోవా గుర్తించెను. ఆమెను రక్షించుదుమని ప్రమాణముకూడా వారు చేసిరి.

ఆదారముక్రిందనున్న ప్రతిది రక్షింపబడునని దేవుడు ప్రయాణము చేసి పలికెను. అవిశ్వాసులతో మిమ్ము నశింపచేయునని దేవుడు ఈ రోజున ప్రమాణము చేయుచున్నాడు.

ఆ దేశములో ఎందరో యున్నారు. కాని బహుకొద్దిమంది మాత్రమే రక్షించబడిరి. మొదట నీవు నీడను చూచినట్లయితే, అసలు దానిని ఇట్టె గుర్తించగలవు.

ఆమె ఇల్లు వర్తమానమందిందు సంఘముగా మారిపోయినది. ఆ వర్తమానమును మిగిలిన సంఘములలో వినిపించుటకు వీలులేదు. వారంగీకరించరు. రక్షింపబడుటకై ఆమె తన ప్రియులను ఆ గురుతు క్రిందికి తెచ్చియున్నది. నీకు ప్రియులగువారినికూడా నీవు ఆ గురుతుక్రిందికి తీసికొని రావలసియున్నావు.

దేవుని ఉగ్రత ఆ పట్టణము మీదికి దిగినది. అయితే ఆ ఎర్రని దారపు గురుతు కల్గిన రాహాబు గృహము మాత్రము సురక్షితముగా కాపాడబడినది.

ఆ పట్టణము సంపూర్తిగా నాశనమయినది. దానిని కట్టయత్నించువాడు శాపగ్రస్తుడని చెప్పబడెను. పునాదివేయుటకు పూనుకొనిన జ్యేష్ట

పుత్రుడు మృతిచెందునని దేవుడు చెప్పియున్నాడు. దేవుని కృపను తిరస్కరించిన ఆ గొప్ప పట్టణము శపించబడినది.

ఈ రోజున అనేకులు తమ పెద్ద పెద్ద శాఖలను చూచుకొని మురిసిపోవుచున్నారు. ఆ శాఖకు చెందినట్లయితే ఏ హాని కలుగక, క్షేమముగా నుండవచ్చునని తలంచుచున్నారు. అది నిజంగా బుద్ధిహీనతయే. రక్తపు గురుతుక్రింద లేనివానికి నాశనము తప్పదు.

రక్తములోనున్న జీవమే ఆత్మ. ఆ ఆత్మయే నేడు గురుతుగా యున్నది. ఐగుప్తులో జీవమునకు చిహ్నముగానున్న ఆ గురుతువలె పరిశుద్ధాత్మ నేడు జీవప్రదాతయైయున్నాడు.

యెహోషువా యేసుకు సాదృశ్యముగానున్నాడు. ''ఆ గృహమును ముట్టుకొనుడి'' అని యెహోషువా తన జనులకు ఆజ్ఞాపించుచున్నాడు. ఆమేన్ !

వేశ్యయగు రాహాబు విని, విశ్వసించి, గురుతును పొందియున్నది.

నీవెంత పాపివైనప్పటికిని, ఎన్ని అక్రమములు చేసియుండినప్పటికిని, నీవు ఈ గురుతు క్రిందికి వచ్చినట్లయితే నీకు శిక్షలేదు.

యెహోషువా అను పదమునకు రక్షకుడు అని అర్థము. యెహోషువా తన వర్తమానికుల మాటప్రకారముగా ఆ యింటిని రక్షించియుండెను. రాహాబును, ఆమె స్వాస్థ్యమును ఆయన కాపాడెను. ఆమేన్ ! ఆమెకు బెత్లెహేములో స్వాస్థ్యమియ్యబడినది. ఆమె సంతానములోనుండియే ప్రశస్తమగు కుమారుడు జన్మించియున్నాడు. యెరికోలో నశించిపోవలసియున్న రాహాబు, విశ్వసించి, గురుతును పొంది, దానిక్రింద నిలచియుండుటవలన, ఇంత గొప్పభాగ్యమునుపొంది చిరస్మరణీయురాలైనది. గురుతు క్రిందనున్నవారందరూ ఐగుప్తుదేశములో రక్షించబడిరి. అదే విధముగా యెరికోలోను రక్షించబడిరి. దానిక్రిందనున్నవారందరూ ఈ దినమున కూడా రక్షించబడెదరు. ఆ గొర్రెపిల్ల రక్తము, ఆ ఎర్రని దారము ఏసుక్రీస్తుకు సాదృశ్యములుగానున్నవి.

హెబ్రీ 13 : 10-20 చదవండి. యేసుక్రీస్తు రక్తము నిత్యనిబంధనగా యున్నది. రక్తపు వాగ్దానము పాపమునుండి మనలను విమోచించుచున్నది. ఈ నిబంధన గురుతు కల్గియున్న జనులు యేసుక్రీస్తు ఆత్మను కల్గి యుందురు. ఆయనయందు విశ్వాసముంచిన వాడు ఆయనచేయు కార్య ములను చేయును.

పాతనిబంధనలో గొర్రెపిల్ల, నూతన నిబంధనలో వధించబడబోవు చున్న యేసుక్రీస్తుకు ముంగుర్తుగా యున్నది.

రక్తము ప్రాణమే. ఆ ప్రాణమే నూతననిబంధనలో మనకు అను గ్రహించబడియున్నది. పాతనిబంధనలో గొర్రెపిల్ల రక్తములో రాతి పలకపై ధర్మశాస్త్రము వ్రాయబడి యున్నది. కాని క్రొత్త నిబంధనలో హృదయ పలకలపై ఆయన తన ధర్మశాస్త్రమును వ్రాయుచూయున్నాడు. ఇది ఆత్మీయ నిబంధన.

యోహాను 14 : 12 లో చెప్పినట్లుగా, ఆయన శక్తి మనకు అనుగ్ర హింపబడియున్నది. ఇది నూతన నిబంధన. నూతన జీవము. ఎందుకనగా యేసుక్రీస్తు మనకు ప్రతిగా బలియాయెను. అందువలననే రక్తముక్రింద నున్నవారికి ఏ శిక్షావిధియు ఇకలేదు. ఆయన బిడ్డలముగా నుండునట్లు మనము మార్చబడితిమి.

ఇప్పుడు యేసుక్రీస్తు నందున్నవారికి ఏ శిక్షా విధియును లేదని రోమా 8 : 1 లో పౌలు పరిశుద్ధాత్మద్వారా పలికెను. యేసుక్రీస్తు నందున్న వారు శరీరముద్వారాకాక, ఆత్మద్వారా నడుతురు.

పాపమునుండి విడుదల పొందియున్న మనకు ఇక ఏ శిక్షా విధి యున్నాము. ఎందుకనగా రక్త ప్రోక్షణవలన పరమందున్న దేవుడు నిన్ను అంగీకరించెను. ఆయన జీవము మనలో నున్నందున, ఇపుడా యన బిడ్డలమై యున్నాము.

నీ శీలమూ దేవుని శీలమై యున్నది. ఆయన సమస్తమును చక్క పరచు న్యాయాధిపతి, నీ తండ్రియొక్క గుణగణములు నీలో యుండును.

పాపమింకను మనలో నిలచియుండినచో మనము శిక్షార్హుల మగుదుము. యేసుక్రీస్తు రక్తముద్వారా మొదట పాపములను శుద్ధిచేసికొనవలెను. అప్పుడు క్రీస్తు ఆత్మ నీమీదికి దిగును. అప్పుడు వాక్య వాగ్దానము లన్నియు నీకు చెందును.

దైవ వాక్యమునకు పూర్ణవిధేయత చూపించుటద్వారా ఈ గురుతును నీవు పొందగలవు. వాక్యమనగా క్రీస్తేనని మరువవద్దు. అట్టి వాక్యము నీ ద్వారా బయలుపరచబడు చుండవలెను.

క్రీస్తులో నున్న నిన్ను ఏదియు తాకజాలదు. నీవు సురక్షితముగా క్రీస్తులో దాగియుందువు. మరణమునకు నీపై అధికారములేదు. నేవు నిత్యుడగు క్రీస్తులోనికి దాటియున్నావు. నీయొక్క శరీరక వయస్సు, వర్చస్సులతో ఏమిప లేదు.

నీవు చనిపోయి యున్నావు. నీ జీవము క్రీస్తులో దాచబడియున్నది. పరిశుద్ధాత్మద్వారా నీవు ముద్రించబడి, క్రీస్తులో నడచుచున్నావు. నీ కంటికి క్రీస్తుమాత్రమే కనిపించును.

"అనుదినము నా మార్గమును ప్రేమతో నింపుము,
పరలోక పావురముతో నేను నడచుచుండగా,
చిరునవ్వు, గానము, నన్ను ఎల్లవేళల వెంబడించును"
ఈ పాటనే నీవు నిత్యమూ గానము చేయుదువు.

అందరితో సఖ్యతగా నుండి, లోకమునకు వాక్యమును చూపించగోరుచున్నాను. నేనే మొదట మాదిరిగా జీవించగోరుచున్నాను. నాయుంతట నేను గాక, క్రీస్తు వాక్యముద్వారానే సమస్తమును చేయుగోరుచున్నాను.

మీరు యేసుక్రీస్తు పత్రికలయి యున్నారు. ఆయన ఆధీనములోనే మీరున్నారు. నీ ఇష్టానుసారముగాకాక, ఆయన చిత్తానుసారముగా జీవించుటకే నీవు నిర్ణయింపబడితివి.

ఆ విధముగా సంపూర్ణ విధేయత చూపించుటద్వారా నీవు గురుతును పొందగలవు. మనము ఈ గురుతు క్రిందనుండి ప్రార్థించవలెను. పాప

పశ్చాత్తాపము నొంది, యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొంది, క్రీస్తు ఆత్మను పొంది, ఆయనను ప్రార్థించినపుడు, ఆయనకు మహిమ కలుగును. ఆ విధముగానున్న వ్యక్తి దేవునికి సంపూర్ణ విధేయుడని బైబిలు చెప్పుచున్నది. అట్టి వ్యక్తి ఆయన మహిమకొరకే సమస్తమును అడుగును. సమస్తమును యేసు మహిమకొరకే చేయవలెనను బుద్ధి కల్గియుండును.

ఈ గురుతు కల్గియుండి ప్రార్థించుచున్న వ్యక్తి, దేవునికి సంపూర్ణ విధేయుడై జీవించుచున్నట్లుగా గుర్తింపబడును. వాక్యముతో ఏకీభవించి, తన జీవితమును కొనసాగించును

అప్పుడు నీవు ఆయనలో భాగమై యుండెదవు. నాలో భాగమై యుండిన ఈ హస్తము, నేను తెమ్మనిన ప్రతివస్తువును నాకు తెచ్చి ఇచ్చును. నా మాటకు లోబడును. నీవును దేవునిలో భాగమై యున్నపుడు, దేవుని ప్రతిమాటకు లోబడి, ప్రతివాగ్దానమును విశ్వసించెదవు. అప్పుడు వాగ్దానము నీకు లోబడును. ఏది చేయవలెనో, ఏది చేయకూడదో వివేచించు పరిశుద్ధ జ్ఞానము నీలోనికి వచ్చును. నీ చేతిని ఎన్నడూ అగ్నిలో పెట్టవు గదా ? ఆ విధముగానే పరిశుద్ధాత్మ నిన్ను కీడులోనికి నడిపించు విషయములోనికి తీసికొని వెళ్ళదు. నిజమైన దైవజనుడు ఈ విధముగా యుండును.

రక్తము మాట్లాడునని పౌలు చెప్పుచున్నాడు. అది ఒక రసాయనము కాబట్టి, రక్తము రక్తము తనంతటతాను మాట్లాడజాలదని మీ అందరూ ఎరుగుదురుకదా ! రక్తము మాట్లాడునని ఎందరెరుగుదురు ? ఆదికాండము 4 : 10 లో హేబేలు రక్తము భూమినుండి మొరపెట్టుచున్నదని వ్రాయబడి యున్నది. అదే విధముగా ఆయన రక్తముకూడా మాట్లాడుచున్నది. హల్లెలూయా !

తన తమ్ముని చంపినట్లుగా కయీను ఒప్పుకొనలేదు కాని, ఒలికించబడిన రక్తము భూమ్మీదనుండి మొరలిడుచున్నది. చంపబడిన వ్యక్తికి రక్తము గురుతుగా నున్నది. హెబ్రీ 12 : 24 లో యేసుక్రీస్తు రక్తము అంతకన్న మరి ఎక్కువగా మొరపెట్టుచున్నదని వ్రాయబడియున్నది.

హేబెలు నీతిమంతుడుగా చనిపోయెను. నిజమైన ప్రత్యక్షత కల్గియుండి ఈ లోకమున జీవించెను. హేబేలు రక్తము కయీనుకు విరుద్ధ

ముగా రోదన చేయుచున్నది. అయితే యేసుక్రీస్తు రక్తము మొరపెట్టుటయేగాక, మనలను విమోచించియున్నది, ఆమేన్ !

ఆయన కుమారులనుగా, కుమార్తెలనుగా మనలనుమార్చినది యేసు రక్తమే. దేవుని ఉగ్రతనుండి నిన్ను కాపాడుచున్నది. హేబెలు రక్తము కయీనును దాచలేకపోయినది. కాని యేసురక్తము మనలను దాచుచున్నది.

అందుకే ఈరోజున కయీను బయటకు రాకల్గుచున్నాడు. రక్తమును మీ జీవితములకు ప్రయోగించండి. అప్పుడు భద్రత ఏర్పడును. దేనికిని వెరవవలసిన అవసరముండదు.

ఈ పనిని నేనెట్లు చేయగలనని నీవను కొనుచున్నావా ?

దానిని ఉపయోగించి చూడుము ! అప్పుడు వాక్యము ఒకటిగానుండి పనిచేయుదురు. నీ బిడ్డలకు దానిని ఉపయోగించుము. రాహాబువలె నీ కిష్టులగు వారందరికి దానిని ఉపయోగించుము. తల్లిదండ్రులకు, సోదర, సోదరీలకు ఆ రక్తమును ఆమె ఉపయోగించినది. అప్పుడు సాతాను పారిపోవును. ఆమేన్ !

ఐగుప్తులో వారు ఆ పనినే చేసిరి. యెరికోలో వారు ఆ పనినే చేసిరి. అపొ. కా 16 : 31 లో కూడా పౌలు ఆ పనినే చేసినట్లుగా చూడగలము.

నీవును, నీ ఇంటివారును రక్షింపబడునట్లు దీనిని విశ్వసించుము. నీ గృహములోనికి యేసుక్రీస్తు వచ్చినట్లయితే, పొట్టిదుస్తులు, పేకలు, సిగరెట్లు, టెలివిజనులు, ఇంకా తదితర పాపపు సాధనముల తలపులు తన్నుకొని పారిపోవును. డాన్సులు, పార్టీలు, సినిమా పుస్తకములు చెత్త సాహిత్యము, లోకసంబంధముగు ప్రతీది దానంతటది ఎగిరిపోవును. నీ ఇల్లు పరిశుద్ధముగా నుండును.

" దేవతలన్నింటినీ నాశనం చేసి, నీ దుస్తులను ఉదుకుకొనుమని " యాకోబు తన భార్యతో చెప్పినట్టుగా, నీవును చెప్పగలవు.

యెహోషువాకూడా తన జనులతో యోర్దానును దాటబోవుముందు ఆ విధముగానే బట్టలు ఉతుకుకొని, పరిశుద్ధ పరచుకొనుడని చెప్పెను.

విశ్వాస సహిత ప్రార్థనతో ఈ రక్తమును ఉపయోగించుము. నీ చుట్టూ క్రైస్తవ వాతారణము కనపడునట్లుగా నీవు జీవించుము. అప్పుడు నిన్ను చూచి, అనేకులు మార్పు నొందెదరు. నీ మాటలలో, నీ చేతలలో క్రీస్తును చూపించుము. గురుతును కల్గియున్న జీవితము అట్టి విధముగా నుండును.

రక్తము నుపయోగించు సమయ మిదియే. ఉగ్రత కుమ్మరింపబడ బోవు చున్నదినాల్లో మనం జీవించుచున్నాం. ఇంటికి వెళ్ళి ఎఫెసీ 2 : 12 హెబ్రీయులకు 9 : 11–14 చదవండి.

మన విశ్వాసము మృతమైనదిగా నుండరాదు. సజీవదేవుని మనము సేవించుచున్నాము. ఆ జీవమే రక్తముద్వారా కడుగబడిన మనలో నిలచి యున్నది.

మారని జీవితములతో ఎన్ని బాప్తిస్మములు పొందియున్నప్పటికిని ఎంత గొప్ప సంఘములో సభ్యత్వము పొందినప్పటికిని ప్రయోజనంలేదు. చచ్చిన సిద్ధాంతాలు పట్టుకొని ప్రేలాడవద్దు. అద్భుతాలు జరుగు కాలం గతించి పోయిందని కొందరు బోధించుచున్నారు. పరిశుద్ధాత్మ లేదని మరి కొందరు బోధించుచున్నారు. అట్టివానిలో నీవు ఏకీభవించవద్దు.

సజీవుడగు దేవుడు సజీవ కార్యములనే చేయును. రోగులను స్వస్థ పరచును. మృతులను లేపును. జరుగనైయున్న సంగతులను బోధించును. నూతన భాషలతో మాట్లాడును. దానికి అర్థము చెప్పును. ప్రవచనము పలికించును. గొప్ప గొప్ప సూచనలు, అద్భుత కార్యములను జరిగించును. ఇది బైబిలు బోధయై యున్నది.

మృతవిశ్వాసమును కల్గియున్న సంఘాలకు వెళ్ళకండి. అట్టి శాఖలతో ఏకీభవించకండి ! ఇట్టి సూచనలను నమ్మనివారితో సహవాసము చేయవద్దు.

సత్యమును వారు వెర్రితనముగా ఎంచుచున్నారు. దేవుని సజీవ సన్నిధిని వారు మౌనులై నిలచియున్నారు. వాక్యమునునమ్మక, ద్వేషించుచూ, తప్పుడు ప్రచారము చేస్తున్నారు. ఆయన ఈ భూమ్మీదనుండగా ఏమీ చేసెనో, ఆ కార్యములనే తిరిగి చేయుచున్నాడు. ఆమేన్ !

"అగ్ని స్తంభము వచ్చినట్లుగా వారూహించు చున్నారని" అనేకులు చెప్పుకొనుచున్నారు.

మేము ఊహలతో జీవించుటలేదు. పౌలునుకూడా వారు ఆ విధము గానే తలంచిరి. ఇశ్రాయేలీయులను చూచి ఐగుప్తువారును అట్లే తలంచిరి. అయితే వారు తుదకు వాగ్దానభూమికి చేరిరిగదా ?

హెబ్రీ 13 : 8 లో యేసు నిన్న నేడు నిరంతరము ఏకరీతిగాయున్నాడని వ్రాయబడియున్నది. ఆయన మారని దేవుడు....అంతేకాని ఊహకాదు

ఆయన సజీవ సన్నిధి మనమధ్య నున్నది. ఇదొక శాఖకు లేక మత. విశ్వాసపు సిద్ధాంతమునకు చెందినపనికాదు. నేను ఒకశాఖను ఏర్పాటుచేయ యత్నించుటలేదు. అట్టిపని క్రీస్తుకు విరోధము. నేను దేవుని వాక్యమును, యేసుక్రీస్తు పునరుద్ధాన శక్తినిగూర్చి బోధించుచున్నాను. ఇది నాకు మాత్రమేకాదు గాని, ఇచ్ఛయించువారందరికి అనుగ్రహించబడును.

నేను గొప్ప వ్యక్తిని కాను. అత్యల్పుడను. మీ సోదరుడను. దేవునిలో మనమంతా చిన్నవారమే.ఆయనయొక్క చిన్నపిల్లలమైయున్నాము ఏం చేయవలెనో మనమెరుగము. ఆయన తన చిత్తమును మనకు తెలిపి, ఆశీర్వదించుచున్నందులకై వందనములు చెల్లించుచున్నాము.

దీనిని మీ అందరితోను పంచుకొన గోరుచున్నాను. ఈ గురుతు మీ అందరికీ అవసరమే. ఉగ్రతను తప్పించుకొను నిమిత్తము యెరికోలో నుండి సిద్ధపడని వారందరూ, ఈ సమయమున ఈ గురుతు క్రిందకు రమ్మని ప్రతిమాలు చున్నాను.

ఆయన లేఖనానుసారముగా మృతులలోనుండి లేపబడ సజీవుడై నిలచియున్నాడు. కొద్దికాలమైనపిదప ఈ యెరికో, ఐగుప్తు నన్ను చూడ వని యేసు చెప్పెను. "అయినను మీరు నన్ను చూతురు. నేను మీతో ఉందును. నా క్రియలు మీరును చేతురని" యేసు చెప్పెను.

సంధ్యాసమయపు వెలుగులో మనం జీవించుచున్నాము. లూథర్, వెస్లీ, పెంతెకోస్తు, యుగములన్నింటిలోను ఆయన ఉండి యున్నాడు.

అయితే ఆ శాఖలన్నియు చీకటిలో తడవులాడుచున్నవి. ఇపుడు గురుతును అనగా రక్తమును ఉపయోగించవలెను. ఈ అంత్యకాలమున శిరస్సువరకూ సంఘము ఎదుగవలసి యున్నది.

ఆయన సజీవుడై మనమధ్య సంచరించుచున్నాడు. లోకాంతము వరకు ఆయన మనతో నుండునని వాగ్దానము చెప్పుచున్నది. ఆయన క్రియలు మనమునూ చేయుదుము !

ఇది భ్రమకాదు కాని ఒక గురుతు. ఆయన బలి రక్తమును మన మంగీకరించి యున్నాము. అదియే జీవమును కల్గించుచున్నది. ఎఫెసీ 4 : 30 లో పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడని వ్రాయబడి యున్నది. ఆ పరిశుద్ధాత్మచే మనలను ముద్రించి యున్నాడు. నీవు నిబంధనానుసారముగా జన్మించిన వ్యక్తివి.

ముద్రించిన దానిని విప్పుటకు ఎవరికీ అధికారముండదు. విమోచనా దినము వరకు మీరు ముద్రించబడి యున్నారని వాక్యము బోధించుచున్నది. అపుడు నీవు తిరిగి లేపబడెదవు.

అంత్యదినమున ఆ విత్తనము మొలకెత్తి నిత్యజీవమును పొందును ఆయనలో మరణములేదు. ఆయనలో నున్నవారికి దుఃఖములేదు. ఆయనలో పాపము లేదు, వ్యాధిలేదు.

ఒకవేళ సాతాను మీకు వ్యాధినిగనుక తెచ్చి ఇచ్చినట్లయితే, మీరీ గురుతును ప్రయోగించండి. నీవు యేసుక్రీస్తుద్వారా వెల చెల్లించబడి కొనబడిన వ్యక్తివని మరచిపోవద్దు.

"నీవు చనిపోతే నశించిపోతావని" సాతాను చెప్పినప్పటికిని, నీవు ధైర్యముతో నీ గురుతును చూపించుము. గురుతులేకుండా సాతానును నీవు ఎదిరించలేవు. నీ సంగతి, గురుతుసంగతి సాతానుకు ఛాలా బాగాతెలుసును

అయితే నీ నిజమైన గురుతును చూడగానే వాడు పారిపోవును. ముద్రించబడిన దానిని విప్పు అర్హత వాడికిలేదు. సడలని విశ్వాసముతో దేవుని వాగ్దానములను పట్టుకొని జీవితయాత్రను కొనసాగించుము. నీతిమంతుని ఆసక్తితోకూడిన ప్రార్థన లోకమును మార్చగలదు.

సాతాను మనలను శోధించును. ఐగుప్తులోకూడ అతడు జనులను శోధించెను. రాహాబు కట్టిన ఎఱ్ఱదారమునుచూచి ఎరికో జనులు, సైనికులు అపహాస్యముచేసి యుండవచ్చును. ఆమెను ఒక ఉన్మాదిగా వారు భావించి యుంటారు. ఇశ్రాలీయులను చూచి, ఐగుప్తు జనులు అపహాస్యము చేసి యుందురని అనుకొనుచున్నాను. రక్తముతో నిండిన ఇండ్లనుచూచి, ఎగతాళి చేసియే యుందురు. విశ్వాసమునుండి దిగజార్చుటకు సాతాను పలు విధములుగా ఆయన జనులను శోధించుచున్నాడు.

అయితే వాక్యమునందలి అచంచల విశ్వాసమే నిన్ను జయశీలునిగా చేయునని గుర్తించుము. సాతానుతో రాజీపడవద్దు దేవుని మాటను పట్టుకొని నిలబడుము. అవ్వ మోసపోయినట్లుగా, సాతాను మాటలకు నీవు మోసపోవద్దు. అవ్వను పొగిడినట్లుగా, సాతాను నిన్నుకూడా పొగడ్తలతో ముంచి వేయును. నీవు నీకున్న వాటిని చూచుకొని సంతృప్తి పడవద్దు.

రక్తము క్రిందలేనట్లయితే నీవు నశించి పోవుదువని మరువకుము. నిన్న నేడు నిరంతరము ఏకరీతిగానున్న యేసు నీపట్ల ఆశ్చర్య కార్యములను జరిగించుటకు సిద్ధముగా నున్నాడు.

"నిన్ను స్వస్థపరచు యెహోవాను నేనే" అని దేవుడు సెలవిచ్చుచున్నాడు. ఆయన వాక్యములో పాలిభాగస్థుడవై జరుగనై యున్న స్వస్థత కూటమునకు సిద్ధపడుము. వాక్యమునందు స్థిరవిశ్వాసము కల్గి యుండుము.

గత కొద్ది వారములలో జరిగిన కొన్ని సాక్షములను నేను మీకు వినిపించెదను. ఏమి వివరించాలో నాకు తోచుట లేదు. యేసు చేసిన కార్యములన్నియు వ్రాయవలెనన్నచో భూలోకమునున్న గ్రంథములు చాలవని లూకా చెప్పెను.

నా సువార్త పరిచర్యలో జరిగిన సంఘటనలను నేను వివరించ నశక్తుడను. ఆయన చేసిన కార్యములు అనేకములు. ఆయనకే మహిమ! హల్లెలూయా! నజరేతులో చేసినట్లుగా జెఫర్సన్‌పల్లాలోకూడా అయన ఆశ్చర్యకార్యములను జరిగించి యున్నాడు. ఇక్కడకుకూడా ఆయన తన

శక్తితో వచ్చి నిలచి యున్నాడు. కపెర్నహోము, నజరేతులలో చేసిన దానికన్న మరి ఎక్కువ స్వస్థతను నేడు ఆయన చేయనిలచి యున్నాడు. ఈ భూలోకములో నుండినపుడు ఆయన జరిగించిన సూచక్రియలు, అద్భుతములు, స్వస్థతలు, ఈ మందిరములో జరిగిన వానితో పోల్చి చూచి నపుడు బహుస్వల్పమేనని ఒప్పుకొనక తప్పదు. ఈ భూలోకమంతటను ఆయన తనను నమ్మిన వారిద్వారా ఈ క్రియలను జరిగించుచున్నాడు. పరిశుద్ధాత్మునికి సంపూర్ణముగా తమ్మునుతాము సమర్పించుకొనిన వ్యక్తులు ఎట్టి అసాధ్యమునైనా సాధ్యముగా మార్చగలరు.

ఆయన వాగ్దానమును గట్టిగా పట్టుకొని, ధృఢవిశ్వాసముతో నిలచి యుండుము. సాతాను పారిపోవును.

దేవుడు ఈ లోకమునకిచ్చిన మరొక గురుతు ఇంద్రధనస్సు. జ్ఞాపక మున్నదా ? ఆ గురుతును ఆయనెన్నడూ మరచిపోక జ్ఞాపకము చేసికొను చున్నాడు. వేల సంవత్సరములు గడచిపోయి నప్పటికిని, తనమాటను ఆయన మరువడు. జలప్రళయముతో ఈ లోకమును ఆయన నాశనము చేయడు.

గాలిలోనున్న కొన్ని మూలపదార్థములవలన ఇంద్రధనస్సు ఏర్పడు చున్నది. భూమిపై విస్తార జలములు క్రుమ్మరించబడకుండా ఆ ఇంద్ర ధనస్సు వర్షమును ఆపివేయుచున్నది. ఎందుకనగా అదిదేవుని నిబంధన, జలప్రళయము రాకుండుటకది గురుతు.

నోవహుదినములలో చేసిన ఆ గురుతును ఆయనెన్నడూ ఉల్లంఘించ లేదు. ఐగుప్తులో గురుతుమకూడా అట్లే ఆయన గౌరవించెను. యెరికోలో కూడా ఆయన తన గురుతును గౌరవించెను. ఆయన తన గురుతును వేలాది సంవత్సరములు గతించుచున్నప్పటికిని మరువక జ్ఞాపకముంచు కొనుచున్నాడు.

లోకము ఎంతగా మార్పుచెందుచున్నప్పటికిని, ఆయన తన గురు తును గుర్తించుచునే యున్నాడు సంఘములు మార్పుచెందుచున్నప్పటి కిని, ఆయన తన గురుతును ఆదరించుచునే యున్నాడు, మన విశ్వాసము,

ఈ మారుచున్న సమాజములో, నిలకడగా జీవించవలెనని దేవుడు కోరుచున్నాడు. ఎన్నో తప్పుడు సిద్ధాంతములు, విభిన్న గుంపులు, సంఘశాఖలు నేడు తమకుండిన విద్యాజ్ఞానముతో, పాండిత్య ప్రతిభతో జనులను మెరుగు పెట్టి విశ్వాసులనుగా తయారుచేయుచున్నారు. అయితే దేవుని కట్టి విశ్వాసులు అవసరంలేదుగాని, అపొస్తలులవలె కార్యములనుచేయు, వాక్యమును నమ్ము, గురుతు కలిగిన విశ్వాసులు అవసరం. గలిలయులో ఆయన బోధించిన రీతిగానే, నేడు మన సంఘములలో బోధించగోరుచున్నాడు. పరిశుద్ధాత్మ చిహ్నము మన మధ్యన కనపడవలెను.

విద్యలేని పేతురు యాకోబులు శృంగారమను దేవాలయమును సమీపించినపుడు ఎవరూ పెద్దగా వారిని గుర్తించి యుండకపోవచ్చును. ఎందుకనగా వారిలో విద్యగాని, ప్రతిభగాని, పాండిత్యముగాని లేదు. అయితే, సినురకు ముందు వారిపై నుండిన ఆయన ఆత్మ, పునరుద్ధానము తరువాతను వారిపై నిలచియున్నది. ఆమేన్ !

హెబ్రీ 14 : 8 లో ఆ మాటనే మనము చదువగలము. మారనిదేవుడా సజీవుడు, ఆయున జీవించుచున్న కారణమును బట్టియే, మనముకూడా ఆయనలో యుండి, ఆయునవలెనే జీవించుచున్నాము. ధిని నెవరైన కాదన గలరా ? యేసుక్రీస్తు రక్తములో నున్న నిత్యజీవ నిబంధనద్వారా సజీవ కార్యములను ఆయున జరిగించు చున్నాడు.

మనసు చచ్చిన వారమైతే, క్రీస్తుతోకూడా బ్రతుకుదుము. క్రీస్తు ఆత్మ మనలో జీవించును. ఒకశాఖ ఆత్మ, లేక పోపు ఆత్మ, లేక మరొక పరిశుద్ధుని ఆత్మ వలస మనము జీవించలేము. ఆయున మనలోను, మన మాయునలోను నున్నట్లుగా ఆ దినమున గుర్తించుదుము. ఆయునే మనకు ప్రతిగా తన్ను తాను బలిగా అర్పించుకొనెను.

పునరుద్ధాన గురుతును ఉపయోగించుడి. మనలను నీతిమంతులుగా తీర్చుటకై ఆయున సజీవుడాయెను. మనముకూడా ఆయనతో లేపబడి, పరలోక స్థలములందు కూర్చుండ బెట్టబడి యున్నాము. ఆయనతో మనకు సహవాసమున్నది.

వీధులలో ఆర్తనాదములు వినబడుచుండగా, ఇశ్రాయేలీయులు మాత్రము నిశ్చింతగా కూర్చొని యుండిరి. ఎందుకనగా వారు రక్తము క్రింద నుండిరి. నేడు మనమును రక్తముక్రింద నున్నట్లయితే దేనికిని భయపడము. వాగ్దాన భూమికి దూసికొని పోదుము. అట్టి విశ్రాంతి స్థలము నకు వెళ్ళుటకై సిద్ధపడుదము !

తలలు వంచి ప్రార్థింతము :

ప్రభువైన యేసూ ! పాపములో క్రుళ్ళిపోవుచున్న లోకమును రక్షించుటకై, నీవు కృప కల్గిన వాడవై పరమును వీడి, నీ జీవమును సిలువలో బలిగా అర్పించితివి. మాకు పాపప్రాయశ్చిత్తము కలుగచేసి, తిరిగి నీ పరిశుద్ధాత్మ సహవాసము ననుగ్రహించితివి. నీ సంఘమునకు గురుతుగా ఇది నీవు వచ్చు పర్యంతము నిలచి యుండును. ప్రభువుకొరకు పిలువబడిన వారందరికిని ఈ వాగ్దానము చెందునని పౌలు చెప్పిన మాటను మేము నమ్ముచున్నాము.

దేవా ! ఈ వర్తమానము వినిన ప్రతి ఒక్కరిని, నీ కొరకు ప్రతిష్ఠించుచున్నాను. సహాయము చేయుము !

నీ బీజములను నీవు ఏర్పరచుకొనిన జనులలో నాటి, ఈ భూలోకములో నీ పునరుద్ధాన శక్తితో వారిని నడిపించుము ! నీ పాప నాత్మతోనింపి నీకొరకు భద్రపరచు కొనుము.

పరిశుద్ధాత్మ సహాయముద్వారా విత్తబడిన వాక్యమును అర్థము చేసికొని, పరిశోధించుకొను జ్ఞానమును వీరికి అనుగ్రహింపుము. ప్రేమ సరిదిద్దునను భావమును వీరిలో పుట్టించుము. నీరాకకు అతిచేరువలో జీవించుచున్నామన్న సంగతిని వీరికి బయలుపరచుము. లోకమంతటను ప్రమాదమును సూచించు దీపములు వెలిగించబడి యున్నవి. సమయము బహు సంకుచితముగా నున్నది !

యేసుక్రీస్తు నామమున ఈ సమయముననే పరిశుద్ధాత్మను వీరికి అనుగ్రహించుమని ప్రార్థించుచున్నాను. జీవితకాలమంతయూ ఆ గురుతును కల్గి జీవించునట్లుగా సహాయము చేయుము !

తలలువంచి యుండగానే, నేనాయనను ప్రేమింతునను పాటను నెమ్మదిగా పాడుకొనెదము !

"నేనాయనను ప్రేమింతును, ప్రేమింతును,
ఏలననగా ఆయనే మొదట నన్ను ప్రేమించెను,
కల్వరి మ్రానుపై,
నా రక్షణ నాయన కొనెను."

ఆయనను ప్రేమించుచూ, మీ జీవితములను ఆయనకు సమర్పించుకొనుడి. ఆయన మీ కొరకు చేసిన దానిని గుర్తించండి ! ప్రేమద్వారా విధేయత, ఐక్యత మనకు అనుగ్రహింపబడి యున్నది. గొర్రెపిల్ల వివాహోత్సవ విందుకై మనమంతా వెళ్ళబోవుచున్నాము. రక్షకుడు మనలను ప్రేమతో పిలుచుచున్నాడు.

"ఆయనే మొదట మనలను ప్రేమించెను,
కల్వరి మ్రానుపై,
ఆయన నా రక్షణను కొనెను."

దేవునికి విరుద్ధముగా నేనేమైనా చేసి యున్నట్లయితే, దైవ సన్నిధిలో ఒప్పుకొను చున్నాను.

దేవా ! నన్ను నీ ఆత్మలో నింపుము. భౌతికముగా నేనీ లోకమును విడిచి పెట్టవలసి యున్నాను. అయితే ఈ జీవితకాలమును నీ ప్రేమలో నింపి, పరులకొరకు పనిచేయు భారమును పుట్టించుము. నిన్ను పోలి నడచుకొను జీవితము నాకనుగ్రహించుము. దివారాత్రులు కష్టించి, నీ కొరకు అనేకులను ప్రోగుచేయు శక్తి నాకనుగ్రహింపుము.

యెరికో వర్తమానికుడిపలె, ప్రతివ్యక్తి నొద్దకువెళ్ళి, గొర్రెపిల్ల రక్త నిబంధన క్రిందకు రమ్మని ప్రకటించుటలో సహాయము చేయుము.

రక్తముతో శుద్ధీకరించబడిన వ్యక్తి జీవపుటాత్మను కల్గియుండు నను నది సత్యమే. రక్తము ఉపయోగించ నంతవరకూ పరిశుద్ధాత్మ సహవాసము

లభించదు. రక్తముద్వారా కడుగబడిన గురుతు కలవాడే నిజమైన క్రైస్తవుడు. అట్టి వ్యక్తిలో క్రీస్తు జీవించును.

సహో॥ నెవెల్లీ ముగింపు ప్రార్థన చేయును. ఈ రాత్రికి స్వస్థత కూటము జరుగును. పెందలకడ రండి! ఏడుగంటలకే ఆరంభించుకొందాం ఏడున్నరకు నేను వేదికపైకి వచ్చెదను.

ఈ రాత్రికి ప్రభురాత్రి సంస్కారముకూడా యున్నది. కాబట్టి ఈ నిబంధనలో పాలు పొందుటను మరువవద్దు. రక్తమును చూచినపుడు ఆయన దాటిపోవునని నేను చెప్పిన వర్తమానమును మరువవద్దు. మీయొక్క జీవమునకు ఆ గురుతు సాక్ష్యముగా నిలచి యున్నది.

మీ హృదయములలో రక్తము కార్యమును చేసినట్లుగా పరిశుద్ధాత్ముడు సాక్షమిచ్చును. రక్తము క్రియను జరిగించనట్లయితే, పరిశుద్ధాత్ముడు మీలోనికి రాడు. మొదట యేసురక్తము, తరువాత ఆ గురుతు వచ్చును. ఆ రక్తముద్వారా విడుదల, విమోచన కల్గుచున్నది. దేవుడు మిమ్మును దీవించుగాక!

గురుతు

(*The Token,* Vol. 2 No. 19)

This Message by Brother William Marrion Branham, delivered in English on September 1, 1963, in Jeffersonville, Indiana, U.S.A., was originally taken from the magnetic tape recording and printed unabridged by Voice of God Recordings. This Telugu translation was printed by:

VOICE OF GOD RECORDINGS
P.O. Box 950, Jeffersonville, Indiana, U.S.A. 47131

## Copyright notice

All rights reserved. This book may be printed on a home printer for personal use or to be given out, free of charge, as a tool to spread the Gospel of Jesus Christ. This book cannot be sold, reproduced on a large scale, posted on a website, stored in a retrieval system, translated into other languages, or used for soliciting funds without the express written permission of Voice Of God Recordings®.

For more information or for other available material, please contact:



VOICE OF GOD RECORDINGS
P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.
www.branham.org